# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 211, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 12 - అక్టోబర్ - 2024


## ఈనెల 15న హర్యానా సీఎంగా నయాబ్ సింగ్ ప్రమాణ స్వీకారం!




ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ పటాపంచలు చేస్తూ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది.

ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ పటాపంచలు చేస్తూ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది. 90 స్థానాలకుగానూ 48 స్థానాల్లో విజయం సాధించి.. ముచ్చటగా మూడోసారి అధికారాన్ని కైవసం చేసుకున్న బీజేపీ ప్రస్తుతం

## జపాన్ సంస్థకు నోబెల్ బహుమతి

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతుల గ్రహీతల వివరాలను స్వీడన్ లోని నోబెల్ బృందం విడుదల చేస్తోంది.

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతుల గ్రహీతల వివరాలను స్వీడన్ లోని నోబెల్ బృందం విడుదల చేస్తోంది.తాజాగా శుక్రవారం శాంతి నోబెల్ పురస్కారాన్ని జపాన్ కు చెందిన 'నిహన్ హిడాంక్యో' సంస్థకు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. ప్రపంచాన్ని




## పని చేయని ప్రభుత్వ ఉద్యోగులకు డేంజర్ బెల్స్.. వేటు వేయాలని ప్రధాని ఆదేశం..!



- సాధారణంగా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి రారు.
- ఒకవేళ వచ్చినా కానీ పని సరిగ్గా చేయరు. ప్రజలను రోజుల కొద్ది తిప్పించుకుంటారు.
- మరికొంత మంది అయితే ఏకంగా పనిని పక్కకు పెట్టి ఇతర పనులు చేసుకోవడం..గేమ్స్ ఆడటం.. ఇలా రకరకాలుగా టైమ్ పాస్ చేస్తుంటారు.

సాధారణంగా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి రారు. ఒకవేళ వచ్చినా కానీ పని సరిగ్గా చేయరు. ప్రజలను రోజుల కొద్ది తిప్పించుకుంటారు. మరికొంత మంది అయితే ఏకంగా పనిని పక్కకు పెట్టి ఇతర పనులు చేసుకోవడం..గేమ్స్ ఆడటం..

మిగతా 2లో

# యాక్షన్ మొదలైంది

### మంత్రి లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్

జగన్ జిల్లాల పర్యటనకు అనుమతి ఇస్తాం

జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుంది..

రాష్ట్రం నుంచి తరలి వెళ్లిన పెట్టుబడులను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్న మంత్రి

ఏపీకి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అంటూ ప్రశంసలు

జగన్ జిల్లాల పర్యటనకు వెళితే చట్ట ప్రకారం అనుమతి ఇస్తామని వెల్లడి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



మంగళగిరి పరిధిలోని కొలనుకొండలో కియా కార్ల షోరూమ్‌ను మంత్రి నారా లోకేశ్ ఇవాళ (శుక్రవారం) ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో పక్క రాష్ట్రాలతో ఏపీ పోటీ పడాలని అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టబోమని, పక్క రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్న వారందరినీ తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన చెప్పారు. టీసీఎస్, లులూ, రిలయన్స్ వంటి కంపెనీలు ప్రస్తుతం ఏపీ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. దానికి కారణం మన బ్రాండ్ అంబాసిడర్, ఆయన పేరే నారా చంద్రబాబు నాయుడు అని లోకేశ్ పేర్కొన్నారు. ఎక్కడి వెళ్లినా చంద్రబాబు నాయుడి రాష్ట్రం అంటున్నారని, ఆయనపై ఉన్న విశ్వసనీయత, నమ్మకం వల్లే రాష్ట్రంలోకి తిరిగి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ కనిపించే కియా కార్లు 'మేడిన్ ఆంధ్రప్రదేశ్' కావడం గర్వించదగ్గ విషయమని లోకేశ్ వివరించారు.

రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమలు


రాజధాని ప్రాంతంలో ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు పెద్ద ఎత్తున ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. సేవల రంగానికి చెందిన కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకొస్తామని ఆయన అన్నారు. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమల నెలకొల్పుతామని అన్నారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్ సంస్థలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**జగన్ జిల్లాల పర్యటనకు అనుమతి ఇస్తాం**

మాజీ సీఎం జగన్ జిల్లాల పర్యటనకు వెళితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక రెడ్‌బుక్‌లో పేరు ఉందంటూ వైసీపీ నాయకులు వణికిపోతున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాదయాత్ర సమయంలో చెప్పినట్టుగానే భూకబ్జాలకు పాల్పడిన వారిపై,

## నిధుల సాధనలో బీజేపీ, కాంగ్రెస్ విఫలం

**తెలంగాణ అంటే ఎందుకంత చిన్న చూపు.. కేంద్రానికి హరీశ్ రావు సూటి ప్రశ్న.. తెలంగాణకు నిధుల కోసం పోరాడటంలో రాష్ట్రంలో ఉ?న్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.**



హైదరాబాద్, : తెలంగాణకు నిధుల కోసం పోరాడటంలో రాష్ట్రంలో ఉ?న్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపిందని శుక్రవారం 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. 'తెలంగాణకు చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు మన రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారు. తెలంగాణకు నిధుల సాధనలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయి. నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష ఎందుకు?. తెలంగాణ ఇతర రాష్ట్రాలతో తన హక్కును, సమానత్వాన్ని కోరుతోంది.అందుకు తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించిన నిధులు సున్నా. అదే ఆంధ్రప్రదేశ్‌కు రూ. 15,000 కోట్ల అదనపు గ్రాంట్లు కేటాయించారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులు ఇవ్వాలి' అని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని

మిగతా 2లో

## విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళతాం



**హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో విద్యా రంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని,.. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.**

కరీంనగర్ జిల్లా: హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో విద్యా రంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని,.. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

మిగతా 2లో

## మరో ఇస్లామిక్ సంస్థపై కేంద్రం నిషేధం

### ఉత్తర్వులు జారీ చేసిన హెూం శాఖ

కేంద్ర ప్రభుత్వం మరో అతివాద ఇస్లామిక్ గ్రూప్‌పై నిషేధం విధించింది.

హిజ్బ్-ఉత్-తహ్రీర్ అనే సంస్థ దేశంలో రహస్యంగా తీవ్రవాద, ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తోందని, అందుకే నిషేధిస్తున్నామని శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.






కేంద్ర ప్రభుత్వం మరో అతివాద ఇస్లామిక్ గ్రూప్‌పై నిషేధం విధించింది. హిజ్బ్-ఉత్-తహ్రీర్ అనే సంస్థ దేశంలో రహస్యంగా తీవ్రవాద,

మిగతా 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



ఖమ్మం జిల్లా: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రెవిన్యూ శాఖ మంత్రి

మిగతా 2లో

## సాక్షి పత్రికకు నిధులు ఇవ్వడంపై విచారణ జరుపుతున్నాం




- ఒకే రోజు 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన ఘనత చంద్రబాబుదన్న పార్థసారథి
- మేనిఫెస్టో పేరుతో గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని దోపిడీ చేసిందని విమర్శ
- కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడిదారులు క్యూ కడుతున్నారని వ్యాఖ్య

ఒక్క రోజులోనే ప్రభుత్వ ఉద్యోగుల చేత 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన

మిగతా 2లో

## జమ్మూలో ఈవీఎంలు మంచివేనా కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి ప్రశ్న

హర్యానాలో ఈవీఎంల అక్రమాలు జరిగితే జమ్మూలో ఎందుకు జరగలేదని,కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎందుకు రావడం లేదని కేంద్రమంత్రి,జమ్మూకశ్మీర్ ఇంఛార్జ్ కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

సీఎం రేవంత్ రెడ్డి ముందు దానికి సమాధానం చెప్పాలి

మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు.

'ఓట్లు జమ్మూలో ఒక రకంగా పోలరైజ్ అయ్యాయి. కశ్మీర్‌లో మరోరకంగా పోలరైజ్ అయ్యాయి.


హర్యానా ఎగ్జిట్ పోల్స్ రాగానే మంత్రి వర్గ కూర్పు పై రాహుల్, సోనియా దగ్గర క్యూ కట్టారు.



హైదరాబాద్:హర్యానాలో ఈవీఎంల అక్రమాలు జరిగితే జమ్మూలో ఎందుకు జరగలేదని,కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎందుకు రావడం లేదని కేంద్రమంత్రి,జమ్మూకశ్మీర్ ఇంఛార్జ్ కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.తెలంగాణ బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి శుక్రవారం(అక్టోబర్11) మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.'ఓట్లు జమ్మూలో ఒక రకంగా పోలరైజ్ అయ్యాయి. కశ్మీర్‌లో మరోరకంగా పోలరైజ్ అయ్యాయి. హర్యానా ఎగ్జిట్ పోల్స్ రాగానే

మిగతా 2లో

## జేసీ ప్రభాకర్‌రెడ్డితో నాకు ప్రాణహాని ఉంది



- తనకు టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి నుంచి ప్రాణహాని ఉందంటూ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- సాక్షాత్తూ ఎస్పీ జగదీష్ సహకారంతోనే జేసీ కుట్రలు చేస్తున్నారని.. ఎన్నికల పోలింగ్ నుంచి ఇప్పటిదాకా పలుసార్లు తానను చంపేందుకు జేసీ ప్రయత్నించారని పెద్దారెడ్డి అన్నారు.
- "మా అన్న కేతిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డిని 2006లో చంపారు. అదే పద్ధతిలో నన్ను హతమార్చేందుకు జేసీ కుట్రలు చేస్తున్నారు.

మిగతా 2లో

## విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళతాం

రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థి నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానని, విద్యా , వైద్యం , టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నింటిపై దృష్టి సరించామని చెప్పారు. జీవో 190 ద్వారా నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేశామన్నారు. నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేల భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ వివిధ విద్యా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని అయ్యానని మంత్రి పొన్నం తెలిపారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, స్కూల్స్‌కు ఉచిత విద్యుత్, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ సిబ్బందికి జీతాలపై ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు19 వేల ప్రమోషన్‌లు, 35 వేల బదిలీలు చేశామని, డీఎస్సీ ద్వారా 10 వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. గురుకులలో మెస్ బకాయిలు చెల్లించడంతో పాటు, అద్దె బకాయిలు కూడా చెల్లిస్తున్నామని, రూ. 5 వేల కోట్లతో ఈ పాఠశాలల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.180 కోట్లతో ఒక్కో పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరంలోపు ఈ పాఠశాల భవనం నిర్మాణం పూర్తి చేస్తామని, అన్ని రకాల వాతావరణానికి తగిన విధంగా ఈ భవన నిర్మాణం జరుగుతుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. అన్ని రకాల వసతులు అంతర్జాతీయ స్థాయిలో కల్పించి తీర్చిదిద్దుతామన్నారు. ఈ ప్రాంతం అంతా ఎడ్యుకేషన్ హబ్‌గా మారాలని.. కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్ ఆ రోజులోనే తెచ్చామని చెప్పారు. ఇన్నోవేషన్ పార్క్ త్వరలోనే భూమి పూజ కార్యక్రమం ఉంటుందని, బస్వపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రంకు స్థల పరిశీలన చేశామని, త్వరలోనే భూమి పూజ కార్యక్రమం చేసుకుంటామన్నారు. సర్వాయి పేటలో టూరిజం హబ్, ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి రూ. 37 కోట్లు కేటాయించుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## మరో ఇస్లామిక్ సంస్థపై కేంద్రం నిషేధం

ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తోందని, అందుకే నిషేధిస్తున్నామని శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం–1967 కింద ఈ సంస్థపై నిషేధం విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. హిజ్బ్–ఉత్–తహ్రీర్ 7 దశాబ్దాలుగా ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగిస్తూ యువతను తీవ్రవాదం వైపు మళ్లిస్తోందని కేంద్రం ప్రభుత్వం పేర్కొంది. జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాలతో ఇస్లామిక్ రాజ్యస్థాపనే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తోందని, అందుకే ఇకపై దేశంలో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగకుండా నిషేధం విధిస్తున్నామని సదరు నోటిఫికేషన్‌లో కేంద్ర హెూం శాఖ పేర్కొంది.

### హిజ్బ్–ఉత్–తహ్రీర్‌పై కేంద్ర హెూం శాఖ ప్రధాన ఆరోపణలు:

1953లో జెరుసలేంలో ప్రారంభమైన హిజ్బ్–ఉత్–తహ్రీర్ ఇస్లామిక సంస్థ దేశంలో దారితప్పిన యువతను తమ గుప్పిట్లో పెట్టుకుని వారిలో ఉగ్రవాద భావజాలాన్ని పెంపొందిస్తోంది.పలు సోషల్ మీడియా వేదికలు, రహస్య యాప్‌లు, స్పెషల్ మీటింగ్స్ ద్వారా యువతను ఈ గ్రూపులో చేర్చుకుని వారిని జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల వైపు మళ్లిస్తోంది.ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా నడుస్తున్న ప్రభుత్వాలను కూలదోయడమే టార్గెట్‌గా పనిచేస్తోంది.4. దేశంలోని అనేక ప్రాంతాల్లో హింసాత్మక చర్యలకు పాల్పడిన హిజ్బ్–ఉత్– తహ్రీర్ భద్రతకు ముప్పుగా మారుతోంది.ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఇంతకుముందు కూడా అనేక ఇస్లామిక్ గ్రూప్‌లపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. దక్షిణ భారత దేశం కేంద్రంగా ఇస్లామిక్ కార్యకలాపాలు నడుపుతున్న పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ), జమ్మూ కశ్మీర్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న జమాత్–ఏ–ఇస్లామి వంటి సంస్థలపై ఇప్పటికే కేంద్రం బ్యాన్ విధించింది.

## సాక్షి పత్రికకు నిధులు ఇవ్వడంపై విచారణ జరుపుతున్నాం

ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదని ఏపీ గృహ నిర్మాణ, సమాచార, పౌర సరఫరాల శాఖ మంత్రి పార్థసారథి కొనియాడారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో ఈరోజు ఆయన తన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం అన్నింటి పైనా పార్టీ రంగులు, బొమ్మలు వేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కాపాడుతోందని చెప్పారు. మేనిఫెస్టో పేరుతో గత ప్రభుత్వం దోపిడీ చేసిందని... ఐదేళ్ల పాలనలో రూ. 10.50 లక్షల కోట్ల అప్పు చేసిందని పార్థసారథి తెలిపారు. అవినీతిని వ్యవస్థీకృతం చేశారని దుయ్యబట్టారు. లబ్ధిదారులకు ఇచ్చే గృహ నిర్మాణ వ్యయాన్ని రూ. 2.50 లక్షల నుంచి రూ. 1.80 లక్షలకు తగ్గించింది కూడా గత ప్రభుత్వమేనని విమర్శించారు. సాక్షి పత్రికకు గత ప్రభుత్వం నిధులు ఇవ్వడంపైనా... ప్రభుత్వ ప్రకటనలను సాక్షికి మాత్రమే ఇవ్వడంపైనా విచారణ జరుపుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొచ్చి లక్షల మందికి ఉపాధిని కల్పించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. పెట్టుబడిదారులు ఏపీకి క్యూ కడుతున్నారని చెప్పారు.

## పని చేయని ప్రభుత్వ ఉద్యోగులకు డేంజర్ బెల్స్..

## వేటు వేయాలని ప్రధాని ఆదేశం..!

ఇలా రకరకాలుగా టైమ్ పాస్ చేస్తుంటారు. ఇలాంటి ఘటనలు మనం నిత్యం చూస్తేనే ఉన్నాం. ఇది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో జరిగే తీరు. అలాగే కొంత మంది లంచాలకు పాల్పడుతుంటారు. లంచం లేనిదే ఏ పనిని ప్రారంభించరు.అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తీరు పై ప్రధాని నరేంద్ర మోడీ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. అవినీతి పరులు, పని చేయని అధికారులపై వేటు వేయాలని యూనియన్ సెక్రటరీలను పీఎం మోడీ ఆదేశించారు. రూల్స్ ప్రకారం.. వారి పని తీరును మూల్యాంకనం చేయాలని సూచించారు. అంచనాలు అందుకోని వారికి సీసీఎస్ రూల్స్ లోని ఫండమెంటల్ రూల్ 56(జె), రూల్ 48 ప్రకారం.. రిటైర్మెంట్ ఇచ్చేయాలని ఆదేశించారు ప్రధాని నరేంద్ర మోడీ. వీరికి 3 నెలల నోటీసు లేదా వేతనం ఇస్తారు. ఈ రూల్స్ అమలులోకి వచ్చాక ప్రభుత్వం 500 మందిని ఇంటికి పంపేసింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ సెక్రటరీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారనీ, పనితీరు సరిగా లేని లేదా అవినీతి పాలిత ప్రభుత్వ ఉద్యోగులపై నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.సోమవారం కేంద్రమంత్రి, సెక్రటరీలతో జరిగిన సమావేశంలో, ప్రధాని మోదీ %జజూ% (పెన్షన్) నిబంధనల ఫండమెంటల్ రూల్ 56 (జె)ను ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, సబంధిత అధికారులకు ఆ ఉద్యోగి, ప్రజల ఆసక్తికి అనువుగా లేరని భావిస్తే, ఆ ఉద్యోగి రాజీనామా చేయాలి.ఢిల్లీ వర్గాల ప్రకారం, రాజీనామా చెయ్యాల్సిన ఉద్యోగికి కేంద్రం మూడు నెలల నోటీస్ లేదా ఆ కాలానికి సరిపడే వేతనాన్ని, అలవెన్సులను అందించాలని కూడా నిర్ణయించింది. ఈ సమావేశం హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాల తర్వాత జరిగింది.రూల్ 56 (జె) ప్రకారం, 55 ఏళ్లు పైబడిన ఉద్యోగులు లేదా 30 సంవత్సరాలు పూర్తి చేసినవారు ప్రభావితమవుతారని తెలుస్తోంది. నియామక సంస్థల అధికారం, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగిని రిటైర్ చేయవచ్చని రూల్ 48 చెబుతోంది. రిటైర్ అయిన వారు ఈ నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేయవచ్చు. ఇప్పటివరకు 500 కంటే ఎక్కువ మంది ఉద్యోగులను ఈ రూల్ కింద బలవంతంగా రిటైర్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ పనితీరు చూపించాల్సిన అవసరం ఉందనీ, ప్రజల సమస్యలను పరిష్కరించాలనీ ప్రధాని మోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారని తెలిసింది. ఉన్నతాధికారుల ప్రస్తుత స్క్రీనింగ్ ప్రక్రియను కూడా సవరణ చేయబోతున్నారని తెలిసింది. ఇది ఉద్యోగుల ర్యాంక్‌పై కాకుండా సెట్ చేసిన ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది.సమావేశంలో, “మంచి పాలన, అభివృద్ధి పనులకు” ప్రోత్సాహం లభిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. హర్యానాలో బీజేపీ విజయం, జమ్మూకాశ్మీర్ చరిత్రలోనే ఉత్తమ ప్రదర్శనను బీజేపీ ఇవ్వడంతో ఆ సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారని తెలిసింది.ప్రధానమంత్రి మోదీ, ఉన్నతాధికారులు, మంత్రులు ప్రజా ఫిర్యాదులను సమగ్రంగా, వేగంగా పరిష్కరించాలని కోరారు. అలాగే, ప్రతి వారం ఒకరోజు ఈ ఫిర్యాదులను పరిష్కరించేందుకు కేటాయించాలని సెక్రటరీలకూ, ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని మంత్రులనూ ఆదేశించారు.

### ఈనెల 15న హర్యానా సీఎంగా

## నయాబ్ సింగ్ ప్రమాణ స్వీకారం!

ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో అక్టోబర్ 15న హర్యానాలో నాయబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈనెల 15న పంచకులలో సీఎంగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం పంచకులలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. అయితే ఆ రోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందుబాటులో ఉంటారో లేదో అనేది తెలియాల్సి ఉందని, ఆయన ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు.హర్యానా ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పంచకుల డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన 10 మంది సభ్యులతో కూడిన అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో పంచకుల అదనపు డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ కూడా సభ్యులుగా ఉంటారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టీవీఎస్ఎన్ ప్రసాద్ గురువారం జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల్లో తెలిపారు.కాగా ఈ ఏడాది మార్చిలో మనోహర్ లాల్ ఖట్టర్‌ను తప్పించి నయాబ్ సింగ్ సైనీని సీఎం చేసిన విషయం తెలిసిందే. సైనీ నేతృత్వంలోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది బీజేపీ... మరోసారి బీసీ నేత అయిన ఆయనకే రాష్ట్ర పగ్గాలను అప్పగించనుంది అధిష్టానం. ముఖ్యమంత్రితోపాట మరికొందరు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొననున్నట్లు సమాచారం.

## జపాన్ సంస్థకు నోబెల్ బహుమతి

అణ్వాయుధ రహితంగా మార్చేందుకు విశేష కృషి చేసినందుకు గాను జపాన్ కు చెందిన నిహన్ హిడాంక్యో సంస్థ నోబెల్ 2024 బహుమతి అందుకోనుంది. స్వీడన్ కు చెందిన శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా వివిధ రంగాలలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రఖ్యాత నోబెల్ పురస్కారాలను ప్రకటిస్తారు. ఈ బహుమతులను నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న గ్రహీతలకు అందజేస్తారు. కాగా సోమ, మంగళ, బుధ, గురు వారాల్లో వైద్య, భౌతిక, రసాయనశాస్త్ర, సాహిత్య రంగాలకు పురస్కార గ్రహీతలను ప్రకటించగా.. నేడు శాంతి బహుమతిని ప్రకటించారు. ఇక అర్థశాస్త్రంలో పురస్కార గ్రహీతలను అక్టోబర్ 14న ప్రకటిస్తారు.

# యాక్షన్ మొదలైంది

తీసుకుంటామని అన్నారు. అలాంటి వారిని విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఫేక్ ప్రచారం చేసేవాళ్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఫేక్ ప్రచారం చేసేవారిపై చర్యల విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరంలేదని అన్నారు. వైసీపీ నాయకులకు మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. చట్టాన్ని ఉల్లంఘించి, ప్రజలను ఇబ్బంది పెట్టిన అధికారులు, వైసీపీ నాయకులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని రెడ్ బుక్ చూపించి గతంలో చెప్పామని, ఈ మేరకు యాక్షన్ మొదలైందని ఆయన హెచ్చరించారు.బ్లూ, గుడ్ బుక్ అంటున్న వైసీపీ నాయకులు తనను చూసి ఇన్‌స్పైర్ అయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, బ్లూ బ్యాచ్ ఆగడాలతో కంపెనీలకు ఇబ్బంది అనిపిస్తే ఎంతటి వారినైనా క్షమించమని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తరలిపోయిన అన్ని కంపెనీలు మళ్లీ తీసుకొస్తామని చెప్పారు. రాయలసీమ(%ఞఖుఖ్రీఖంవవఞఖ%) తయారీ, ఉత్తరాంధ్ర సేవా రంగాలకు కేంద్రాలుగా మారతాయని తెలిపారు. పరిపాలన మాత్రం ఒకే చోట జరుగుతుందని, అభివృద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకు విస్తరింపజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రెడ్ బుక్ యాక్షన్ మొదలైందని చట్టాన్ని ఉల్లంఘించి ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలు ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌కు రెడ్ బుక్‌లో తమ పేరు ఉందో లేదో అనే కంగారు ఉందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. యాక్షన్ అయితే అనివార్యమని, వైసీపీ వాళ్లు ఏ పుస్తకం పెట్టుకున్నారో వాళ్లకే స్పష్టత లేదని.. కానీ తన నుంచీ ఇన్స్పైర్ అయ్యారని అర్థమైందన్నారు. రాయలసీమ తయారీ రంగానికి, ఉత్తరాంధ్ర సేవా రంగానికి కేంద్రాలుగా మారనున్నాయని, పరిపాలన ఒకే దగ్గర ఉండాలి, అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలకు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఇప్పుడిప్పుడే పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని, బ్లూ బ్యాచ్ ఆగడాల వల్ల పరిశ్రమల స్థాపనకు ఇబ్బంది అనిపిస్తే ఎంతమాత్రం ఉపేక్షించమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. వరదలొస్తే జగన్‌లా పరదాలు కట్టుకునట్లు.. సీఎం చంద్రబాబు అండ్ టీమ్ ఇంట్లో కూర్చోలేదన్నారు. మాజీ సీఎం జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుందని ఎద్దేవా చేశారు. గతంలో ఇలానే ఆత్మలతో మాట్లాడి కియా తమ ఘనతే అన్నారని, ఇప్పుడు టీసీఎస్ గురించి ఏ ఆత్మతో మాట్లాడారని ప్రశ్నించారు. జగన్ హయాంలో తరిమేసిన పరిశ్రమలన్నీ మళ్లీ తెస్తున్నామని.. ఇందుకు లూలూ, అశోక్ లైల్యాండ్ లే ఉదాహరణ అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.కాగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి లోకేశ్ ఇటీవల ముంబైలో టాటా సన్స్ బోర్డు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇంకోవైపు.. హీరానందానీ సంస్థల డైరెక్టర్ హర్ష్ హీరానందానీతో సమావేశం అయినట్లు నారా లోకేశ్ ప్రకటించారు. రాయలసీమలో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు, విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్‌లకు ఉన్న అవకాశాలపై చర్చించానని లోకేశ్ పేర్కొన్నారుకాగా గత వైసీపీ ప్రభుత్వం ప్రచార పిచ్చితో రేషన్ కార్డులను కూడా తమ పార్టీ రంగులతోనే నింపేసింది. వాటిపై ఒకవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి, మరోవైపు జగన్ బొమ్మలు ముద్రించి లబ్ధిదారులకు పంపిణీ చేసింది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు అవుతున్నా ఇప్పటికీ ఆ కార్డులపైనే రేషన్ సరుకులు సరఫరా చేస్తున్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పాత రేషన్‌కార్డులను తొలగించి కొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త రేషన్‌కార్డుల రూపకల్పనపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కసరత్తు చేస్తోంది.

### జమ్మూలో ఈవీఎంలు మంచివేనా

# కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి ప్రశ్న

మంత్రి వర్గ కూర్పు పై రాహుల్, సోనియా దగ్గర క్యూ కట్టారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ చేసే అవకాశం లేదు.ఆర్టికల్ 370పై కాంగ్రెస్ మాట్లాడే ధైర్యం చేయడం లేదు. జమ్మూ కశ్మీర్‌లో ఆరుగురు కాంగ్రెస్ నుంచి గెలిస్తే ఆ ఆరు మంది ముస్లింలే.బీజేపీ నుంచి గెలిచిన 29 మంది హిందువులే. 19 మంది కొత్తవాళ్ళు. భద్రత విషయంలో కేంద్రప్రభుత్వ విధానంలో మార్పు లేదు. జమ్మూలో టెర్రరిజం పై మరింత జాగ్రత్తగా ఉంటాం. జమ్మూలో సరిహద్దు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుంది. ఈ ఎన్నికల్లో ఒక్క రాయి విసిరిన సంఘటన జరగలేదు.భారతదేశంలో పాకిస్థాన్ ఐఎస్ఐ యాక్టివిటీ తగ్గింది.పెద్ద నోట్ల రద్దుకు పాకిస్తాన్‌లో దొంగ నోట్ల ముద్రణ ఒక కారణం. పాకిస్తాన్‌కు ఇతర దేశాల మద్దతు లేకుండా చేయడంలో భారత్ సక్సెస్ అయ్యింది.ఒక్క చైనా మాత్రమే పాకిస్తాన్‌కు మద్దతు పలుకుతోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు.

బెదిరింపులకు దిగుతారా?

మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయొచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు.

మురుగునీరు ఏం చేస్తారు?

ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగునీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండించారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

మాకే ఓట్లు..

ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 98శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయని కిషన్ రెడ్డి చెప్పారు. కశ్మీరీ పండిట్లు మొత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటనా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జార?ండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టామని, చైనా ఆహారం, ఆయుధాలు పాకిస్థాన్‌కు ఇస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్‌లో పాక్ ఆటలు ఇకపై సాగనివ్వమని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

## జేసీ ప్రభాకర్‌రెడ్డితో నాకు ప్రాణహాని ఉంది

అనంతపురం: తనకు టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి నుంచి ప్రాణహాని ఉందంటూ తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సాక్షాత్తూ ఎస్పీ జగదీష్ సహకారంతోనే జేసీ కుట్రలు చేస్తున్నారని.. ఎన్నికల పోలింగ్ నుంచి ఇప్పటిదాకా పలుసార్లు తానను చంపేందుకు జేసీ ప్రయత్నించారని పెద్దారెడ్డి అన్నారు.“మా అన్న కేతిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డిని 2006లో చంపారు. అదే పద్దతిలో నన్ను హతమార్చేందుకు జేసీ కుట్రలు చేస్తున్నారు. జేసీ గూండాలకు ఎస్పీ జగదీష్ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. నాపై ఇప్పుడు మూడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఎన్నికల సమయంలో సిట్ విచారణ చేసిన ఘటనలపై మళ్లీ కేసులు ఎందుకు నమోదు చేశారో ఎస్పీ జగదీష్ సమాధానం చెప్పాలి” అని కేతిరెడ్డి పెద్దారెడ్డి డిమాండ్ చేశారు.కాగా, యాడికి మండలంలో జేసీ ముఠా బరితెగించింది. స్థానికులను భయకంపితులను చేసింది. చంపుతామంటూ పలువురు వైఎస్సార్ సీపీ నేతలను బెదిరించడమే కాకుండా ఓ నాయకుడిని కిడ్నాప్ చేసింది. యాడికి మండలంలో త్వరలో 4 వైన్ షాపులు ఏర్పాటు కానున్నాయి. వాటికి సంబంధించి లైసెన్సుల కోసం యాడికి మండల కేంద్రం నుంచి ఎంపీటీసీ సభ్యుడు రామ్మోహన్, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, వైఎస్సార్ సీపీ నాయకుడు బాలిరెడ్డి, రాయలచెరువు గ్రామానికి చెందిన జానా దరఖాస్తు చేసుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన ముఠాను ఉసిగొల్పారు.ఆయన ఆదేశాలతో గురువారం మధ్యాహ్నం టీడీపీ నేత, మాజీ ఎంపీపీ రంగయ్య, టీడీపీ మండల కన్వీనర్ రుద్మనాయుడు, పరిమి చరణ్ ఆధ్వర్యంలో వంద మందితో కూడిన పచ్చ ముఠా రంగంలోకి దిగింది. యాడికి మండలకేంద్రానికి చేరుకుని ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ ఇంటి తాళాలను పగుల గొట్టింది. వైఎస్సార్ సీపీ నాయకుడు బాలిరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఆయనతో పాటు కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురి చేసింది.మద్యం షాపు కోసం చేసిన దరఖాస్తును విరమించుకోవాలని వార్నింగ్ ఇచ్చింది. ఎంపీటీసీ సభ్యుడు రామ్మోహన్ ఓ టీ స్టాల్ వద్ద ఉన్నాడని తెలుసుకుని అక్కడికే వెళ్లింది. ‘ఒరేయ్ నీకు ఎన్ని గుండెల్రా.. మా ప్రభుత్వంలో మద్యం షాపుల కోసం టెండర్లు వేస్తావా.. వాటిని విరమించుకోకపోతే చంపుతాం’ అంటూ బెదిరించింది. టెండర్ రసీదులు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఇంటి వద్ద ఉన్నాయని చెబుతుండగానే స్కార్పియో వాహనంలో రామ్మోహన్‌ను పచ్చ నేతలు ఎక్కించుకెళ్లారు.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి విషయాన్ని తాడిపత్రి డీఎస్పీ, జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి తెలియజేశారు. ఈ క్రమంలో ఎస్పీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన యాడికి సీఐ ఈరన్న తన సిబ్బందితో టీడీపీ శ్రేణులను వెంబడించారు. రాయలచెరువు వద్ద వారి వాహనాన్ని ఆపి రామ్మోహన్‌ను కాపాడారు.

# నిధుల సాధనలో బీజేపీ, కాంగ్రెస్ విఫలం

మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాలకు తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపడంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది.. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరు కాగా.. తెలంగాణకు మాత్రం దక్కింది గుండు సున్నా అన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని మేము ఎప్పటికీ సహించేవాళ్లం కాదన్నారు.ఎప్పటికైనా ఇంటిపార్టీ బీఆర్ఎస్సే తెలంగాణకు రక్షణ కవచం అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై ఇప్పటికైనా ఆ పార్టీలు స్పందించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరోసారి మెండిచేయి చూపిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ట్విటర్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. మొదట్నుంచీ కేంద్రానికి తెలంగాణ అంటే చిన్నచూపే అని హరీశ్ రావు అన్నారు.కేంద్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాల వేడుకల నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100 కోట్లు ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం గుండు సున్నా మిగిల్చిందని హరీశ్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 8మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయీ సాధించలేకపోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపీలూ నిధుల కేటాయింపుపై మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే లోక్‌సభలో బీఆర్ఎస్ ఉంటే రాష్ట్రానికి అన్యాయం జరిగేది కాదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేశారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఆ సమయంలోనూ తెలంగాణ ఎంపీలు నోరు మెదపలేకపోయారని ఆయన ఆగ్రహించారు.ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ గ్రాంట్ కింద రూ.15,000 కోట్లను ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిందని, కానీ తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేశారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి ఇచ్చారని తమకు బాధలేదని, కానీ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందనేదే తమ ఆవేదన అని చెప్పుకొచ్చారు. నిధుల కేటాయింపులో కేంద్రం మొదట్నుంచీ తెలంగాణకు మొండి చెయ్యే చూపిస్తోందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. తమ రాష్ట్రం పట్ల ఇంత వివక్ష ఎందుకంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలని, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన

పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేసి విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్క వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. అంతర్జాతీయ స్టా అండ్ తో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభుత్వం నిర్మాణం చేయబోతోందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంధోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంధోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.కాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఇవాళ మధ్యాహ్నం.2 గంటలకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లోని కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడనున్నారు. ఇందుకోసం కొందుర్గు శివారులోని సర్వే నంబర్ 109లో 20 ఎకరాలు కేటాయించారు. సీఎం రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శశాంక, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనులను పర్యవేక్షించారు.

## మహిషాసుర మర్ది దేవి అందరికీ శక్తి,
## ధైర్యం మరియు విజయాన్ని ప్రసాదించాలి: బొండా రవితేజ



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : దసరా నవరాత్రులలో భాగంగా నేడు "మహార్నవమి సందర్భంగా" ఇంద్రకీలాద్రిపై నందు "శ్రీ మహిషాసుర మర్దిని" గా దర్శనమిచ్చిన అమ్మవారినీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ప్రముఖ న్యాయవాది బొండా రవితేజ దర్శించుకుని ఆ అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై సెంట్రల్ నియోకవర్గం పై ఉండాలని కోరుకుంటూ నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. 9వ రోజు దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మహిషాసుర మర్దిని దేవి అమ్మవారి అలంకరణ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని. దేవతలను ఓడించి, త్రిలోకాలను తన ఆధీనంలోకి తీసుకున్న రాక్షసుడు మహిషాసురుడును దేవతలు ఓడించలేకపోయారు. అప్పుడు, దేవతల ప్రార్థన మేరకు, పార్వతి దేవి మహిషాసురుని సంహరించడానికి మహిషాసురమర్ది అనే రూపం.మహిషాసురమర్ది దేవి మహిషాసురునితో భీకరమైన యుద్ధం చేసి మహిషాసురుడు అనేక రూపాలు మారి, దేవిని ఓడించడానికి ప్రయత్నించాడు అని కానీ మహిషాసురమర్ది దేవి తన శక్తితో మహిషాసురుని అన్ని రూపాలను ఓడించి, చివరకు అతన్ని సంహరించింది అని. ఆ అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ బొండా రవితేజ ప్రజలందరికీ దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు.

## దుర్గతి నాశిని.. మహాశక్తి మహిషాసుర మర్దిని



రెంటచింతల, (శుభోదయం న్యూస్): దేవి ఆరాధనలతో సాగిన నవరాత్రులు ముగింపు దశకు చేరుకున్నాయి. శరన్నవరాత్రులలో చివరి తొమ్మిదో రోజు ఆశ్వయుజ శుద్ధ నవమి ఎంతో మహిమాన్వితమైనది కావడంతో అమ్మవారు పలు ఆలయాలు, మండపాలలో మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. అసుర ప్రవృత్తిని అణచివేసే మహాశక్తి మహిషాసుర మర్దిని. లోక కంటకుడైన



మహిషాసుర్ని వధించటానికి దేవతలందరూ తమ తమ శక్తులను ధారపోయడంతో జగన్మాత ఈ రూపం దాల్చిందని పురాణాలు చెబుతున్నాయి.ఉగ్రరూపంతో, చేతిలో త్రిశూలం, సింహవాహినియైన అమ్మవారు దుష్ట శిక్షణ గావిస్తున్నట్లుగా భక్తులకు దర్శనమిస్తోంది. మహిషాసుర మర్దిని స్తోత్రం, లలితా సహస్రనామ స్తోత్రంతో భక్తులు షోడశోపచార పూజలు చేసి అమ్మవారి కరుణాకటాక్షాలు కోరారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, రామాలయం, చౌడేశ్వరి ఆలయం, ఉట్ల స్తంభాలు మండపం, పాల్వాయి జంక్షన్ కనకదుర్గ గుడి, సత్రశాల ఆలయాల్లో జరిగిన దేవీ ఆరాధన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కుంకుమార్చన పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి చీరలు, పసుపు, కుంకుమ, నైవేద్యాలు సమర్పించారు.నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జగన్ అయిదేళ్ల పాలన, చేశామంటున్న
## అభివృద్ధికి రోడ్లే సాక్ష్యం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, (శుభోదయం న్యూస్): అక్టోబర్ 11: కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలనకు సంబంధించి మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు ప్రత్తిపాటి పుల్లారావు . ప్రజలు పాతాళానికి పడేసినా ఇంకా తానేదో చేశానంటున్న జగన్ ప్రగల్భాలకు వేల కోట్ల మేర గుంతలు పడిన, ధ్వంసమైన రోడ్లే సాక్ష్యమని చురకలు వేశారాయన. ఇదేనా ప్రజలకు జగన్ చేసి న మేలు అని ఎద్దేవా చేశారు. నాదెండ్ల మండలం కనపర్రు నుంచి ఇర్లపాడులోని కేంద్రీయ విద్యాలయం వరకు రహదారి నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. కనపర్రు నుంచి కేంద్రీయ విద్యాలయం వరకు రహదారి నిర్మాణానికి గాను రూ.40లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం ఉన్నా రోడ్ల నిర్వహణ, నిర్మాణం, విస్తరణకు కనీస నిధులు కేటాయించేవారని, వాటికి కూడా మంగళం పాడిన ఘనుడు జగన్ రెడ్డని అన్నారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్లు ఇప్పుడు కనీసం గుంతలు పూడ్చే కార్యక్రమం కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. పెద్దఎత్తున కొత్త రోడ్లనిర్మాణం కోసం ఎదురు చూస్తున్నాయని, ఉపాధి హామీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో త్వరలోనే వాటన్నింటికో పరిష్కారం చూపించాల్సి ఉందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమంలో ఇదేతరహా లోని గ్రామీణ సమస్యలు ఎన్నింటినో తీర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

## నూతన బస్సులు ప్రారంభించిన
## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

వినుకొండ, (శుభోదయం న్యూస్), అక్టోబర్ 11: ఆర్‌టిసి డిపోకు కొత్తగా కేటాయించిన 2 ఇంద్ర ఏసి బస్సులు, 4 ఎక్స్ప్రెస్ బస్సుల సర్వీసులను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలను నాటారు. వినుకొండ ఆర్టీసీ డిపో ను ?15 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో సువిశాలమైన ప్రాంగణంలో మోడ్రన్ బస్ స్టాండ్ ఏర్పాటు కు ప్రణాళికలు సిద్ధం చేసి నవీకరీంచనున్నామని రవాణాశాఖ మంత్రి తెలిపారు. వినుకొండలో స్టేడియం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆంజనేయులు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని, స్థానిక శాసన సభ్యులు తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు డిల్లికి వెళ్లి నిధులు తీసుకొచ్చారని, జగన్ మోహన్ రెడ్డి బూడిద తప్ప ఏమీ తేవడం చేతకలేదని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే జివి ఆంజనేయులు పాటు అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ కందుకూరు డిపోకు లాభాలు వచ్చేలా అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ల నాయకులు పలు సమస్యలను మంత్రి దష్టికి తీసుకువచ్చారు. ఆర్‌టిసి గ్యారేజ్, బస్టాండ్ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న, సమస్యలన్నీ సంబంధిత మంత్రి దృష్టిలో ఉంచారు. డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఈ.డి. వేంకటేశ్వరరావు, రవాణా అధికారులు ఉన్నారు.

## బుచ్చయ్యనగర్ కనకదుర్గ అమ్మవారి
## సన్నిధివద్ద భారీ అన్న సమారాధన



రాజమహేంద్రవరం రూరల్, (శుభోదయం న్యూస్): బుచ్చయ్య నగర్ గ్రామంలోని ధాబా కొట్టుసెంటర్లో గల శ్రీ కనకదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు ఘనంగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజుశుక్రవారంఅమ్మవారు మహిషాసుర మర్దినిదేవిగా భక్తులకు



దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సుమారురెండువేల మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయంలో ఏర్పాటు చేసిన పీఠంలో 53 మంది భవాని దీక్ష చేపట్టారు. అన్నపూర్ణ పారాయణం, కుంకుమ పూజలు, భజనలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ పెద్దలు చిన్ని మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో భక్తులు, భవానీలు, కమిటీ సభ్యులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత అపరాజిత దేవిగా భక్తులు ఆరాధిస్తారని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా, దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని దారపనేని అన్నారు. పంచ ప్రకృతి మహా స్వరూపాల్లో మొదటిది దుర్గా రూపమని, భవ బంధాలతో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి, మోక్షాన్ని ప్రసాదించే దుర్గామాత కోటి సూర్య ప్రభలతో వెలుగొందే అమ్మవారిని అర్చిస్తే శత్రు పీడనం తొలగిపోయి సర్వాత్ర విజయం ప్రాప్తిస్తుందని అందుకే దసరా పండుగను విజయదశమిగా పిలుస్తారని దారపనేని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబం విజయదశమి పండుగ పర్వదినాన కనకదుర్గ అమ్మవారిని పూజించి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## నేడే ఆలకూరపాడు
## శ్రీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



టంగుటూరు, (శుభోదయం న్యూస్): విజయదశమి మహోత్సవాల సందర్భంగా టంగుటూరు మండలం ఆకూరపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా శనివారం ఉదయం 5 గంటలకు శ్రీ సాయి బాబా స్వామి వారికి కాగడ హారతి, 6 గంటలకు పంచామృత అభిషేకం, 10 గంటల 30 నిమిషాలకు భజన కార్యక్రమం, మధ్యాహ్నం12 గంటల 30 నిమిషాలకు మధ్యాహ్న హారతి, తదుపరి అన్న సంతర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా 2 గంటల 32 నిమిషాలకు మహా హారతి, సాయంత్రం 6 గంటలకు 15 నిమిషాలకు సాయిబాబా వారికి సంధ్యా హారతి, అనంతరం రాత్రి 8 గంటలకు పల్లకి సేవ, 10 గంటలకు శజ్ హారతి ఇవ్వడం జరుగుతుందన్నారు. కనుక భక్తులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

## స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో....
## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బొట్లగూడూరు అంగన్వాడి కేంద్రంలో స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ మాట్లాడుతూ బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు అని బాలికలు సరోజినీ నాయుడు,సావిత్రీబాయి పూలే లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశ జనాభాలో స్త్రీలు లేదా బాలికలు సగం మంది ఉంటున్నారు.వీరిని సాంఘికంగా ,ఆర్థికంగా,లైంగిక విచక్షణతో అడుగడుగునా అణచి వేయబడుతున్నా రన్నారు. స్త్రీలకు సమాన హక్కులు కల్పించడమే కాకుండా ఆచరించి స్త్రీవిద్యను ప్రోత్సహించి వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేద్దాం అన్నారు.బాలికలను ప్రేమగా చూసుకుందాం,బాలికలకు రక్షణ కల్పించి బాగా చదివిద్దాం, ఎలాంటి వైపరీత్యాలను అయినా తట్టుకొని జీవించే విధంగా ముందుకు నడిపిద్దాం అన్నారు. స్త్రీలు లేకపోతే మానవ సమాజమే ఉండదు. స్త్రీల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కంకణం కడదాం అన్నారు.అనంతరం స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ 18 సం , లోపు బాలికలు చదువుకోవాలని వారిని పనికి పంపించకూడదు అని బలవంతంగా బాల్య వివాహాలు నిర్వహించరదన్నారు.ఒకవేళ ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తుంటే వెంటనే 1098,112,100,టోల్ ఫ్రీ నంబర్లకు లేక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు.అనంతరం ఆడపిల్లను పుట్టనిద్దాం-ఆడపిల్లలని బతకనిద్దాం -ఆడపిల్లలను చద వనిద్దాం-ఆడపిల్లలను ఎదగనిద్దాం,ఆడబిడ్డలు దేశానికి గర్వకారణం అని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,వెల్ఫేర్ అసిస్టెంట్ పి. మస్తాన్ రావు,అంగన్వాడి కార్యకర్తలు ,బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై సాధించిన మంచి విజయమే విజయదశమి
### యారవ శ్రీనివాసులు(ఏఎంసీ చైర్మన్ కనిగిరి)



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి (దసరా) అని కనిగిరి ఏఎంసీ చైర్మన్ ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా ఎంత శక్తిమంతమైనదైన అంతిమ విజయం మంచినే (ధర్మాన్ని) వరిస్తుంది అని ఆయన అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగు వారందరికీ ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తులతూగాలని కోరారు. ప్రతి కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ దీవెనలు ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రాళ్లపాడు రిజర్వాయర్ ను
## సందర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



లింగసముద్రం, (శుభోదయం న్యూస్): మండలంలోని రాళ్లపాడు రిజర్వాయర్ కు ముందుగా పూజలు చేశారు. ఆ తరువాత మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇరిగేషన్ను పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మాట్లాడారు.మన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వంలో ఇరిగేషన్ కి సంబంధించి మూడు వందల కోట్లు విడుదల చేసింది. ఇందులో భాగంగా మన రాళ్లపాడు రిజర్వాయర్ కు ముప్పై ఐదు లక్షల రూపాయలు కాలువల మరమ్మతుల కోసం ఉపయోగించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా సోమశిల జలాశయం నుంచి 1.5 టిఎంసి నీరు విడుదలకు మంత్రివర్యులు ఆనం ఆదినారాయణ రెడ్డి మరియు ఇరిగేషన్ మంత్రి నారాయణ వారితో మాట్లాడి సోమశిల నుండి నీరు విడుదల చేపిస్తానని కాలు మీద కొంతమంది రైతులు అడ్డుకట్టలు వేశారు దాని గురించి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో మాట్లాడి అడ్డంకులు తొలగించి త్వరగా నీరు తీసుకొస్తామని తాగు మరియు సాగునీరుకి ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## దసరా సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలు ఆహారం పంపిణీ



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ(8341221414) కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా విజయదశమి (దసరా) సందర్భంగా శుక్రవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, దసరా దాతలందరి సహకారంతో కందుకూరు పట్టణం వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు ,నిరాశ్రయులకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.మరియు సుందరయ్య నగర్ లో ఉన్న ఆడ పిల్లలకి నూతన వస్త్రములు,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.మరియు కొంతమంది పేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గోనుగుంట వేణుగోపాలరావు(శ్వేతా స్టూడియో) మాట్లాడుతూ రవ్వా శ్రీనివాసులు సేవ చేయాలనే ఉద్దేశంతో వృత్తి వ్యాపారాల్లో బిజీగా ఉన్నా కూడా అకలితో ఉన్న వారి వద్దకే ఆహారాన్ని అందిస్తూ, పర్వదినాల్లో పేద పిల్లలు కూడా నూతన వస్త్రాలు ధరించి సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి పండుగకు నూతన వస్త్రాలు అందజేయడం మంచి పుణ్య కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్),చీదెళ్ల కృష్ణ, (మణికంఠ గార్మెంట్స్ ),ఇన్నమూరి శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన
## ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): చెడుపై సాధించిన విజయమునకు గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అందరికీ ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు అర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.విజయదశమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతోజరుపుకోవాలని ఆయన అన్నారు. దుష్ట శిక్షణకు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారం ఎత్తిందని, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని ప్రజలు జరుపుకుంటారని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన
## మాజీ ఎమ్మెల్యే కందుకూరు ఇన్చార్జి బుర్రా మధుసూదన్




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు కందుకూరు ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ గారు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజయదుందుభీ మోగించాలని, ఆ దుర్గామాత కటాక్షం నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన
# మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు.ఆ జగన్మాత ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని "మానుగుంట మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు
## నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): చెడుపై మంచి సాధించిన విజయమే దసరా అని, ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ రోజు ఏ పని తలపెట్టినా విజయవంత మవుతుందన్నారు. దుర్గాదేవి ఆశీస్సులు ప్రతిఒక్కరికీ ఉండాలని, ప్రతి ఇంటా ఆనందాలు నిండాలని, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. 9 రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి, వైభవంగా పూజలు నిర్వహించిన ప్రజలు దసరా పండుగ రోజున రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రం కోసం రాత్రింబవ ళ్లు శ్రమిస్తున్నారని, వారి ఆశయం నెరవేరాలని, ప్రజలందరికీ మంచి జరగాలని తెలిపారు.

## బాలికలు ఉన్నత విద్యలో అవకాశాలను
## అందిపుచ్చుకొని అన్ని రంగాలలో పురోగతి సాధించాలి

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్



ఏపీ స్టేట్ బ్యూరో,(శుభోదయం న్యూస్): అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించే సదస్సు నకు విశిష్ట ఆతిధిగా పాల్గొన్న ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన బాలికలకు శుభాకాంక్షలు తెలియ



చేసినారు.ప్రస్తుత పరిస్థితులలో మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని బాలికలు ఉన్నత విద్యలలో అవకాశాలను అందిపుచ్చు కొని ఐఏఎస్ ఐపీఎస్ ఆర్మీ తదితర అన్ని రంగాలలో పురోగతి సాధించాలని,స్వాతంత్ర్యం అనంతరం ఎవరు ఎంచుకోనటువంటి రంగాన్ని ఎంచుకున్న కిరణ్ బేడీ ఐపీఎస్ లో దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నారని బాలికలు ఎవ్వరూ ఎంచుకొనటు వంటి రంగాలలో స్పోర్ట్స్, ఆర్మీ రంగాలను ఎంచుకొని దాంట్లో ప్రావీణ్యతను సంపాదించు కుంటే మీకు దానంతట అదే గుర్తింపు లభిస్తుందని పెద్ద పెద్ద కలలు కనలని ఆ కలలను నెరవేర్చుకొనుట కొరకు ప్రతి ఒక్కరు సాధన చేయాలని ఉన్నత స్థితికి ఎదగాలంటే దానిపై మక్కువ కలిగి ఉండాలని అమ్మాయిలు సాధన చేస్తే సాధించలేనటు వంటిది ఏమీ లేదని బాల బాలికలకు ప్రభుత్వం వారు కల్పించే టటువంటి సదుపాయాలను మరియు పథకాలను గురించి ప్రతి ఒక్క బాలిక కూడా తెలుసుకొని ఉండాలని, దానికి టీచర్ల యొక్క సపోర్టు ను బాలికలకు అందించాలని సుకన్య సమృద్ధి పథకం దాని వలన కలిగే ఉపయోగాలను గురించి తల్లిదండ్రులు అవగాహనను కలిగి ఉండాలని తెలిపారు.బాలికలు విద్యలో ముందంజలో ఉన్నట్లు దానికి నిదర్శనం నూజివీడులో ఉన్న ఐ ఐ ఐ టి లో 70 శాతం మంది బాలికలు చదువుకుంటున్నారని చైల్డ్ మ్యారేజ్ వలన కలిగే అనర్థాలను గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బాలికలకు అన్యాయం జరగకుండా ఉండేలాగా ప్రతి ఒక్క బాలిక కూడా తమ తల్లిదండ్రులకు తెలియ చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బాలికలు నిర్వహించిన నృత్య ప్రదర్శన చాలా బాగుందని వారందరినీ పేరుపేరునా అభినందించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్సమాజం అంటేనే సమస్యలు ఉంటాయని సదరు సమస్యల పట్ల పోరాడి గెలుపొందాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బాలికలకు తెలియ చేసినారు.

# పల్లె బాట పట్టిన అటవీ శాఖ సిబ్బంది

గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే

సమాచారం తెలపండి : అటవీ క్షేత్ర అధికారి కళావతి



సిద్ధవటం, అక్టోబర్11, (శుభోదయం న్యూస్): అటవీశాఖ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అటవీ శాఖ సిబ్బంది పల్లె బాట పట్టారు అటవీ ప్రాంతం నుండి కొండ సంపద తరలిపోకుండా అటవీ క్షేత్ర అధికారి కళావతి, పర్యవేక్షణలో అణువణువునా రాత్రింబవళ్లు సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తున్న విషయం తెలిసిందే మండల పరిధిలోని ఎస్ రాజంపేట,జ్యోతి, వంతాటి పల్లె గ్రామాల్లోప్రజలకు అటవీ శాఖ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ వన్యప్రాణులవేట, ఎర్రచందనం అక్రమ రవాణాలను అడ్డుకోవడంలో అటివి శాఖకు, సహకరించాలని ఆ ప్రాంత ప్రజలను ఆమె కోరారుమీ గ్రామాల్లోకొత్త వ్యక్తులు వాహనాలు ఎవరైనా సంచరిస్తే అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే అటవీ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్,కే ఓబులేసు, ఎఫ్ బి ఓ, పెంచల రెడ్డి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ నిత్య పూజ స్వామి కార్తీక మాసం తలనీలాల వేలం పాట


సిద్ధవటం, అక్టోబర్ 11(శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన 2024 సంవత్సరం కార్తీక మాసంలో భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు వేలం పాట ఈ నెల 15వ తేదీ మంగళ వారం ఉదయం 10:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగ నాయక స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ%శ్రీ% అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి తెలియజేశారు.ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు లక్ష రూపాయలు, డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు, పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించి అచ్చు (డిపాజిట్ తో కలిపి) రశీదు పొందాలన్నారు. మిగిలిన షరతులు వేలం పాట సమయం లో తెలియజేస్తామనీ ఆయన తెలిపారు.

## రైతు పంట పొలాలను పరిశీలించిన అగ్రికల్చర్ సిబ్బంది



సిద్ధవటం, అక్టోబర్11, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం టక్కోలు రైతు సేవా కేంద్రం పరిధిలోని భాగ్య లక్ష్మి అనే మహిళ రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన ఏటీఎం ( ఎనీ ట్రైన్ మనీ) మోడల్ ను వ్యవసాయ శాఖ సిబ్బంది శుక్రవారం సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు శుక్రవారం మాట్లాడుతూ రైతులు ప్రతిరోజు పొలాలను గమనిస్తూ ఫన్య రక్షణ చర్యలు సకాలంలో తీసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు చీని నిమ్మ చెట్లకు సిట్రన్, బట్టర్ ఫ్లై అనే పురుగు పంట పొలాల్లో నివారించుటకు క్లోరం ట్ర నిలిప్రోలు అనే పురుగు మందును లీటరు నీటిని,0,3 మిల్లీలీటర్ చొప్పున పిచికారి చేయాలని ఆయన అన్నారు అలాగే డ్రిప్ ఇరిగేషన్ కొరకు ప్రాథమిక తనిఖీ చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకులు ఆకుల వంశీ ఫణింద్ర, పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో అమ్మవారి కిభక్తి శ్రద్ధలతో పూజలు



సిద్ధవటం, అక్టోబర్11, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9 వ రోజు భక్తు లు విజయదుర్గాదేవి మహిషాసుర మర్ధిని దేవి అలంకారముతో భక్తులకు దర్శనమిచ్చింది గ్రామాల్లో దసరా వేడుకలు సందర్భంగా గత ఆరు సంవత్సరాలుగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో బంధుమిత్రులు అమ్మవారి భక్తులతో ఉప్పరపల్లి గ్రామం జనసంద్రోహం గా మారింది వచ్చిన భక్తులకు అమ్మవారి కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు మంచినీటి వసతి మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో తెదేపా నేత పుత్త బాబు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న ఈ వేడుకల్లో విజయ దుర్గా దేవి ఉత్సవ విగ్రహాన్ని గత 6 సంవత్సరాలుగా వేడుకల్లో ఏర్పాటు చేసి ఉత్సవాలు వైభవంగా చేస్తున్నావని గ్రామాల్లో ప్రతి కుటుంబానికి విజయ దుర్గాదేవి ఆశీర్వాదం ఉండాలని మా ప్రాంత ఆడబిడ్డలకు అష్ట ఐశ్వర్యాలు భోగభాగ్యాలు వారి కుటుంబాలలో అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరు ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి
## అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లీ ఆలయంలో మూడవ తేదీ గురువారం నుంచి దసరా



నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల వేడుకల్లో లైవ్ రోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లి దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నవమి ఉభయ దాతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు రాయప్రోలు తులసినాథ్,సుమంత్ లు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో రాచూరి గణపతి దంపతులు, బొంతల రామ్మోహన్రావు దంపతులు, ఇమ్మడిశెట్టి కిషోర్ దంపతులు ,దర్శి మస్తాన్ రావు, రాచూరి సురేష్, మెంట నరసింహారావు, జి రామారావు, మంచి కంటి సుబ్బారావు, కారం శెట్టి నారాయణ, ముప్పసాని రాఘవ, ఈనాడు గోపాల్,సరాబు చంద్ర, సేగు కృష్ణయ్య, మునగనూరి సుబ్బారావు, రాచమడుగు వేణు, నవమి ఉభయ దాతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చెడుపై సాధించిన మంచి విజయమే విజయదశమి

చంద్ర మధుసూదన్ రావు

(మాజీ ఏఎంసీ చైర్మన్ ఉదయగిరి)



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి (దసరా) అని ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్, వరికుంటపాడు టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా ఎంత శక్తిమంతమైనదైన అంతిమ విజయం మంచినే (ధర్మాన్ని) వరిస్తుంది అని ఆయన అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని ఉదయగిరి నియోజకవర్గం ప్రజలకు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగు వారందరికీ ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తులతూగాలని కోరారు. ప్రతి కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ దీవెనలు ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## చెడుపై సాధించిన మంచి విజయమే విజయదశమి

దేవన బోయిన మధు

(వైస్ ఎంపీపీ వరికుంటపాడు)



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి (దసరా) అని ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా ఎంత శక్తిమంతమైనదైన అంతిమ విజయం మంచినే (ధర్మాన్ని) వరిస్తుంది అని ఆయన అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని ఉదయగిరి నియోజకవర్గం ప్రజలకు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగు వారందరికీ ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తులతూగాలని కోరారు. ప్రతి కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ దీవెనలు ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# దేవీ నవరాత్రులలో శోభిల్లిన బతుకమ్మ
# సిరుల బతుకమ్మ.. మా ఇంటి వెలుగమ్మ



రెంటచింతల(శుభోదయం న్యూస్): పూలతో నిలువెత్తు బతుకమ్మను పేర్చి పసుపు కుంకుమలతో గౌరమ్మను తయారుచేసి పూజించే బతుకమ్మ దేవి శరన్నవరాత్రుల్లో శోభిల్లింది. స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయం, చౌడేశ్వరి ఆలయం , రామాలయంలో దసరా నవరాత్రులు వైభవంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో



సాయంత్రం మహిళలు ఆయా ఆలయాల్లో గౌరీ దేవిని కొలిచే బతుకమ్మ సంబరాల్లో విశేషంగా పాల్గొని చేసే ఆటపాటలతో ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ 9 రోజులు మహిళలు బతుకమ్మను వివిధ రూపాలతో పూజలు చేస్తూ తమ కుటుంబాలు సుఖశాంతులతో వర్ధిల్లాలని గౌరమ్మను కొలిచారు. పాటలకు రాగయుక్తంగా లయబద్ధమైన తాళం వేస్తూ మహిళలు ఆడిపాడుతున్నారు. సౌభాగ్యానికి,ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు ఇంటింటా మహిళలు ఆలయాలకు తరలివచ్చి ఉత్సాహంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. కుటుంబ క్షేమాన్ని కాంక్షిస్తూ, తమ సౌభాగ్యాన్ని నిండు నూరేళ్లు కాపాడమంటూ గౌరీ దేవికి ప్రతిరూపంగా భావించే బతుకమ్మ తల్లిని కొలిచారు.గౌరీదేవిని కొలిచిన అనంతరం అక్కడి పారే నీళ్లలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. పసుపు కుంకుమలతో ముత్తైదువు మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకొనగా, పిండి వంటలను ప్రసాదంగా స్వీకరించారు.

## కనకదుర్గమ్మ వారి ఆశీస్సులు
## ప్రతి ఒక్కరి పై ఉండాలి : ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ తూర్పు రాయలసీమ పట్ట భద్రరుల శాసనమండలి సభ్యులు, కుప్పంనియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చౌదరి దసరా శుభాకాంక్షలు తెలిపారు.లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు.ఆ జగన్మాత ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ఈరోజు విజయవాడ ఉండవల్లిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు కలిసి నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని లోకేష్ ని కోరారు. రామాయపట్నం పోర్టు ప్రాంతంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్)ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కందుకూరు నియోజకవర్గంలోని పలువురు దాతలు అందించిన 4,65,726/- రూపాయల విరాళాన్ని లోకేష్ కి నాగేశ్వరరావు అందజేశారు.

## దసరా శరన్నవ రాత్రి మహోత్సవాలు



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఒంగోలు కర్నూల్ రోడ్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు దేవి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదో రోజు మారెళ్ళ వివేకానంద- సుబ్బమ్మ . కొమ్మి రమణయ్య- రాజేశ్వరి. మారెళ్ళ రాజేశ్వరి ఆధ్వర్యంలో వేద పండితులచే విశేష పూజలు తో ఘనంగానిర్వహించారు. ఈ పూజలో కార్యక్రమంలో ధర్మకర్తలు పేల ప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా) ప్రమీల. బ్రహ్మానందం చిలకమ్మా దంపతులు తోపాటు భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గాదేవికి తొమ్మిదో రోజు మైహిషాసుర మర్దనీ దేవి అలంకారంతో అలంకరించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.


## బీసీ చైతన్య సమితి ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధిగా ఓగూరి ఏడుకొండలు నియామకం



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): జాతీయ బిసి చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బిసి రమణ ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జాతీయ బీసీ చైతన్య సమితి అధికార ప్రతినిధిగా పామూరు పట్టణానికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి ( గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కుమారుడు) ఓగూరి ఏడుకొండలును జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు నియమించి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ నాయకులు బీసీ సామాజిక వర్గాలు ఐక్యమై సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు సూచించారు. ముఖ్యంగా బీసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు విశ్లేషించారు. బీసీ సామాజిక వర్గాలు సంఘటితమై తమ హక్కులను సాధించుకునే దిశగా అడుగులు ముందుకు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కన బోయిన ప్రసాద్, ఓగూరి శివ, బత్తుల నాగేశ్వరరావు, వేముల మల్లికార్జున, తాళ్లపల్లి నాగయ్య, చింతగుంట్ల వాసు, బొప్పూరి బాబు, లక్కన బోయిన మల్లయ్య, డి నాగయ్య, వి చందు పలువురు పట్టణ ప్రముఖులు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సమాజభివృద్ధి కోసం.....

### సాంకేతిక పురోగతి మరియు వివిధ సవాళ్లపై అంతర్జాతీయ సమావేశం




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): నిన్న మరియు నేడు జరిగిన సమాజభివృద్ధి కోసం సాంకేతిక పురోగతి మరియు వివిధ సవాళ్లపై అంతర్జాతీయ సమావేశంలో సమర్పించన వివిధ పరిశోధన పత్రాలుతో ముగిసినది. ముగింపు కార్యక్రమంలో సిబిఐటి కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి యునైటెడ్ నేషన్స్ యొక్క 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు గురుంచి వివరించారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో వృత్తాకార ఆర్థిక విధానాల పాత్ర పరిశోధన పత్రం గురుంచి వివరించారు. నెట్‌వర్కింగ్ మరియు సైబర్ సెక్యూరిటీలో కృతమ మెద్దస్సు యొక్క పాత్ర గురుంచి సైబర్ సెక్యూరిటీ నిపుణుడు శ్రీ రవికిరణ్ వివరించారు. కార్యక్రమంలో సిబిఐటి కళాశాల ప్రొఫెసర్ డి రామణ్, ఈ సమావేశ నిర్వహణకర్త ప్రొఫెసర్ కట్టుపల్లి సుధాకర్ హాజరయ్యారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



ఎల్లారెడ్డి (శుభోదయం న్యూస్ ): మండలంలో అంబేద్కర్ యువజన సంఘం విలేజ్ భిక్కనూర్, ఎల్లారెడ్డిమండల అధ్యక్షుడు అమృత రావు అధ్యక్షతనలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు బేగరి మైసయ్య, ఉపాధ్యక్షులు మేతరి సుమంత్, గుడ్డనుల కిరణ్, కార్యదర్శి షేర్ పల్లి మహేందర్, కోశాధికారి మాదెల విద్యాసాగర్, సలహాదారులు ఆంధ్రయ, రవి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ బిట్ల సురేందర్, డివిజన్ అధ్యక్షులుమర్లు సాయిబాబా, ఉపాధ్యక్షులు సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి కుసుల కంటే సాయిలు, విలేజ్ శ్రీధర్, రమేష్, బన్నీ, సన్నీ, ఏప్రియం, వంశీ, అరవింద్, రాజు, ససూన్, గణేష్, కెపాల్, దేవరాజ్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ డిమాండ్



గాంధారి, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేకమంది పేదలకు ఇండ్లు లేవని ఇళ్లస్థలాలు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎగరాకు 7500 చొప్పున ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు భరోసా జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గాంధారి శాఖ కార్యదర్శి గా సరాఫ్ కిసాన్ రావు ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కమ్మరి సాయిలు, మధు, రాములు, ట్విట్టర్ రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మున్సిపల్ చైర్మన్



ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి మండలం లోని బిక్కనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేందర్ కూతురు నామకరణ కార్యక్రమంలో శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహర్ ఖాద్రి, బన్నీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మెన్ ను సన్మానించిన యూనియన్ బ్యాంక్ మేనేజర్




ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను యూనియన్ బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్ శుక్రవారం సన్మానించారు. బ్యాంకులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ను బ్యాంక్ సిబ్బంది శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అభిషేక్, క్యాషియర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్




రామగుండం, అక్టోబర్11, (శుభోదయం న్యూస్): రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు జీడికే 11 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా కార్మికులకు వడ్డించడం జరిగింది.సింగరేణి కార్మిక వర్గంకి కాంగ్రెస్ ప్రభుత్వం లో 33% లాభాల



వాటా ప్రకటించి కాంటాక్ట్ కార్మికులకు చరిత్రలో లేనివిధంగా 5000 రూపాయలు ఇచ్చింది అని చెప్పడం జరిగింది 11 ఇంక్లైన్ కార్మికులకు ప్రధాన సమస్య డ్యూటీకి వెళ్ళే రోడ్డు మార్గమును శాశ్వతంగా రోడ్డు ఏర్పాటు చేసి త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది.సింగరేణి కార్మికుల ఆశీర్వాదంతోనే భారీ మెజార్టీతో నేను విజయం సాధించనని మీకు ఏ కష్టం వచ్చినా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పడము జరిగిందీ.సింగరేణి సంస్థ పురోగతి ఉజ్వల భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పడం జరిగిందిఅమ్మవారి ఆశీస్సులతో రామగుండం ప్రజానీకం సింగరేణి కార్మిక కుటుంబాలు సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందిసింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు అందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలుపడం జరిగింది..ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగరేణి అధికారులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నిరుద్యోగ యువతకు భరోసా కల్పించిన రేవంత్ సర్కార్

### కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు మాదరబోయిన రవికుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు



గోదావరిఖని టౌన్, అక్టోబర్11, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రములో యువతలో విశ్వాసాన్ని పెంపొందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 11062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగింది ఇట్టి నియామకాల భర్తీ నిరుద్యోగ యువతకు ఒక భరోసా కల్పించింది అని కాలయాపన లేకుండా ఉద్యోగ కాళీలు భర్తీ అవుతాయి అని నమ్మకం కలుగుతుంది అని నిరుద్యోగ యువత భావిస్తున్నారు గత ప్రభుత్వం తో పోలుస్తూ రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి గా సమర్థ వంతంగా పాలన కొనసాగిస్తున్నారు ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న క్రమంలో అన్ని వర్గాల ప్రజలు హర్షం



వ్యక్తం చేస్తున్నారు అని బ్లాక్ 1 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదర బోయిన రవికుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు అన్నారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రములో అధికారం లోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గృహ అవసరాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం గా ఇవ్వడం రైతులకు రెండు లక్షల మందికి రుణ మాఫీ. చేయడం ఆరోగ్య ఖర్చుల కోసం 10 లక్షల రూపాయల విలువైన ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తున్న క్రమంలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అని ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజుకు మద్దతు పెరుగుతుండటం తో దురుద్దేశం తో ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాల వైఖరి పట్ల ప్రజల్లో స్పందన ఉంటడం లేదని ఈ ప్రభుత్వం పని చేస్తున్న ప్రభుత్వం అని సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులకు ఇటీవల లాభాల బోనస్ కాంట్రాక్టు కార్మికులకు మొదటి సారి లాభాల్లో 5000 రూపాయల బోనస్ లభించడం కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోంది అని బ్లాక్ 1అధ్యక్షులు మాదర బోయిన రవికుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర జిల్లా రామగుండం నగర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జమ్మి మొక్క నాటే కార్యక్రమం విజయవంతం చేయాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



రామగుండం, అక్టోబర్11, (శుభోదయం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబించే విధంగా ప్రజలందరూ సంతోషంగా కుటుంబ సమేతంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ దసరా పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రతి ఇంట సంతోషంగా నిర్వహించుకోవాలని రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్ కోరారు. సకల జనులందరికీ విజయదశమి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ... హిందూ సాంప్రదాయంలో విజయదశమి పర్వదినం రోజున జమ్మిచెట్టును పూజించటం





సాంప్రదాయంగా వస్తుందని పూర్వికులు ఆచరిస్తున్న సంప్రదాయాన్ని నేటికీ ఆచరిస్తూ వస్తున్నామని ఇలాగే మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. దసరా పండుగ రోజున జమ్మి పూజను నిర్వహిస్తారని అనంతరం కుటుంబ సభ్యులు స్నేహితులు ఆత్మీయులకు పంచుతూ తమ ఆనందాలను వ్యక్తం చేస్తారని పేర్కొన్నారు. ఈ విజయదశమి సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వాహకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ రావు గారు ఇచ్చిన 500 మొక్కలను పార్టీ లకు అతీతంగా నాటాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు. కార్యకర్తలు కూడా ప్రతి గ్రామంలో, నియోజకవర్గాల్లో మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపుఐలయ్య యాదవ్, మురళీధర్ రావు, అచ్చె వేణు,కార్పొరేటర్ కృష్ణవేణి గారు, చల్లగురుగుల మొగిలి, నూత తిరుపతి, చిలకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నీలం మధు ముదిరాజ్ సీఎం కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నీలం



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిశారు, ఈ సందర్భంగా పూల మొక్క అందించి సీఎం కు దసరా మరియు బీసీ కులగణన అమలుపై శుభాకాంక్షలు తెలిపారు.బీసీ ల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయం పట్ల నీలం మధు హర్షం వ్యక్తం చేశారు, బీసీ లకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ సామాజిక న్యాయం దిశగా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.బీసీ కులగణన తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని ధిమా వ్యక్తం చేశారు.ప్రజాపాలన కొనసాగిస్తు అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నీలం మధు కు ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పథకాలను ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సైనికుడి లా కృషి చేసి పార్టీ బలోపేతానికీ కృషి చేస్తానని నీలం మధు తెలిపారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పి. నరహరి ఐఏఎస్



గోదావరిఖని టౌన్, అక్టోబర్11, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని పవర్ హౌస్ లోని కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని, ఎల్బి నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు, అంతరం గోదావరిఖని 11 ఇంక్లైన్ గని పై చండీ హెూమం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దసరా సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



రామగుండం, అక్టోబర్11, (శుభోదయం న్యూస్) : విజయదశమి పర్వదినం పురస్కరించుకుని శనివారం సాయంత్రం గోదావరిఖని సింగరేణి స్టేడియంలో జరిగే వేడుకలను ఏర్పాట్లను రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు పరిశీలించారు. సింగరేణి స్టేడియంలో అద్భుతంగా నిర్వహించే వేడుకలను



సింగరేణి కార్మిక కుటుంబాలు, అన్ని వర్గాల ప్రజలు వీక్షించి వీక్షించాలని కోరారు. కార్పొరేషన్ తో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో వేడుకలు అత్యంత అద్భుతంగా నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరింత ఆర్భాటంగా చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి సింగరేణి వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ అనంతరం శనివారం జరిగే దసరా వేడుకలను ప్రజలు సంతోషాల మధ్య జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా చేయాలని దుర్గమ్మ వారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కార్పొరేషన్ నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి సంస్థ జిఎం లలిత్ కుమార్ తో పాటు స్థానిక పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణారావు





పాపన్నపేట, (శుభోదయం న్యూస్): ఏడుపాయల వనదుర్గా భవాని మాతను తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణారావు శుక్రవారం దర్శించుకున్నారు.అర్చకులు పార్థివ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆయన వెంట జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు సుంకరి కృష్ణ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి,ఉపాధ్యాయులు అంజాగౌడ్ పంతుల రమేష్,నరేందర్ రెడ్డి,రమేష్ తదితరులు ఉన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

## విద్యా సంస్థల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు




పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11, (శుభోదయం న్యూస్): ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థల ఏర్పాటు చేయడం జరుగుతుందని శుక్రవారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మండలంలో అడవి సోమనపల్లి గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మార్పు తిసుకువస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామని అన్నారు. గ్యారెంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్, మరియు ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం వచ్చే నెల నుంచి ప్రారంభిస్తామని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినెట్ సహచరులు ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు.యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల క్రింద ప్రభుత్వం మొదటి విడతలో 28 పాఠశాలలను మంజూరు చేసిందని, మానేరు నది ఒడ్డున ఉన్న అడవి సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించిన డిఎస్సీ నియామకం అంశాన్ని రికార్డు సమయంలో ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి, ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా 11 వేలకు పైగా నూతన టీచర్లను నియమించడం జరిగిందని, ఇదే గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ అనే యువకుడికి ఎస్.జి.టి ఉద్యోగం లభించిందని అన్నారు. గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, విద్యాశాఖ మెరుగుపరిచేందుకు కమిషన్ ఏర్పాటు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో , అన్ని వసతులతో కుల, మత భేదాలు లేకుండా మన విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను మంజూరు చేస్తుందని, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనారిటీ వంటి అన్ని రంగాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన అందుతుందని, విద్యార్థుల సౌకర్యం కొరకు తరగతి గదులలో డిజిటల్ స్మార్ట్ బోర్డ్, కంప్యూటర్ ల్యాబ్ , 5 వేలకు పైగా పుస్తకాలతో కూడుకున్న గ్రంథాలయం మొదలగు అత్యాధునిక సౌకర్యాలతో 25 ఎకరాల విస్తీర్ణంలో విద్యాసంస్థ నిర్మాణం ఉంటుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో క్రికెట్ , ఫుట్ బాల్ ,బాస్కెట్ బాల్, టెన్నిస్ మొదలగు క్రీడలు ఆడేందుకు అవసరమైన గ్రౌండ్, ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. వచ్చే సంవత్సరం దసరా నాటికి ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని, అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట అంతర్జాతీయ స్థాయి విద్య అందుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలలో ,2500 పైగా విద్యార్థుల చదువుకుంటారని, వీరికి 120 మంది టీచర్లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. గ్రీన్ ఎనర్జీ ద్వారా సొంతంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 250 నుంచి 300 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. త్వరలో రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లో కూడా ఇటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లోను మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. మంత్రి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతి రక్షక కవచ కిట్ పై దాదాపు 9 వేల రూపాయలు ఖర్చు చేసి సబ్సిడీపై పూర్తి ఉచితంగా గౌడ సోదరులకు అందిస్తుందని, చెట్టు పై కల్లు తీసేందుకు వెళ్లినప్పుడు ఈ కిట్ ఉపయోగించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని, ప్రతి గౌడ సోదరుడు ఈ కిట్ ను వినియోగించాలని అన్నారు. చెట్టు పైకి ఎక్కి కళ్ళు తీసే గౌడ సోదరులను గుర్తించి కాటమయ్య రక్షక కిట్లను ముందుగా పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించి ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తుందని అన్నారు. మన రాష్ట్ర భవిష్యత్తు పిల్లలని, అటువంటి పిల్లల కోసం సమీకృత విద్యాలయాలు నిర్మించడం సంతోషకరమని అన్నారు. బీ ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి విద్యా హక్కు కల్పించారని అన్నారు. హైదరాబాద్ లో కాక వెంకట స్వామి విద్యా సంస్థను ఏర్పాటు చేసి సంవత్సరానికి 5 వేల మందిని తక్కువ ధర విద్య అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన వసతులతో కూడిన రెసిడెన్షియల్ విద్యా సంస్థ ఆశించిన స్థాయిలో లేవని గమనించి ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, ముందస్తుగా 28 నియోజకవర్గాలలో నేడు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలో మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోని అడవి సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ మంజూరు కావడం జరిగిందని అన్నారు. 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థ నిర్మిస్తున్నామని, భవిష్యత్తు అవసరాల కోసం మరో 5 ఎకరాలు విస్తరించే అవకాశం సైతం ఇక్కడ ఉందని, గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకుండా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ కోసం 900 మీటర్ల ప్రత్యేక 4 లైన్ రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు రూపొందించామని అన్నారు.నాణ్యతతో కూడిన భవన నిర్మాణ వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని వస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ,ఆర్.%డ% బి ఈ.ఈ.భావ్ సింగ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, ఎక్సైజ్ సూపరంటెండెంట్ మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చయ్యనగర్ కనకదుర్గ అమ్మవారి ఆలయ సన్నిధివద్ద భారీ అన్న సమారాధన....



రాజమహేంద్రవరం రూరల్, (శుభోదయం న్యూస్): బుచ్చయ్య నగర్ గ్రామంలోని ధాబా కొట్టుసెంటర్లో గల శ్రీ కనకదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రి దసరా మహెూత్సవాలు ఘనంగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజుశుక్రవారంఅమ్మవారు మహిషాసుర మర్దినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.



ఈ సందర్భంగా సుమారురెండువేల మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయంలో ఏర్పాటు చేసిన పీఠంలో 53 మంది భవాని దీక్ష చేపట్టారు. అన్నపూర్ణ పారాయణం, కుంకుమ పూజలు, భజనలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ పెద్దలు చిన్ని మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో భక్తులు, భవానీలు, కమిటీ సభ్యులు ఆకాశపు చిన్ని, కెల్లా శ్రీనివాస్, వావిలాల సత్యనారాయణ, వావిలపల్లి వెంకటరమణ చిన్నం ఆనంద్,వినోద్ కుమార్, పడాల సురేష్, రవి కిరణ్, లక్ష్మణరావు, రాజు, వాసు కుమార్ మరియు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన





పాపన్నపేట, (శుభోదయం న్యూస్): దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు పాపన్నపేటలో ఘనంగా జరుగుతున్నాయి. నీలాగైనీ వద్ద ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం వద్ద శుక్రవారం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.అర్చకులు విశ్వనాథ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని దీవించమ్మ..దుర్గమ్మ తల్లి అని వేడుకున్నారు.యువసేన యూత్,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్యపూజలు కొనసాగాయి.

## సిద్దిధాత్రి గా..వనదుర్గమ్మ




పాపన్నపేట, (శుభోదయం న్యూస్): విజయదశమి దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడుపాయల వనదుర్గ క్షేత్రంలో శుక్రవారం ఘనంగా సుహాసిని పూజ,చండీ హెూమం నిర్వహించారు.అమ్మవారిని మెరూన్ వస్త్రాలతో సుందరంగా అలంకరించి,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వనారాయణి సిద్ధిధాత్రి గా



వనదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది.దుర్గమ్మను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొల్లా వారి దేవస్థానం నాగార్పమ్మ అమ్మవారు.....

### దుర్గాదేవి రూపంలో మహా ఉత్సవ ఊరేగింపుకు విశేష భక్త సందోహాము





ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఒంగోలు నగరంలోని గద్దలగుంట పాలెంలో కొల్లా వారి దేవస్థానంలో నాగార్పమ్మ అమ్మవారు దుర్గాదేవి రూపంలో మహా ఉత్సవ ఊరేగింపుకు కొల్లా వారి కుటుంబ సభ్యులు, కొల్లా వారి ఆడపడుచుల కుటుంబ సభ్యులు హాజరు అయిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో విశేష భక్త సందోహముతో నైవేద్యం, పసుపు కుంకుమ లతో బయలుదేరి తోట వారి వీధి, నెహ్రూ బొమ్మ నుంచి గాంధీ బొమ్మ నుంచి రామాలయం మీదుగా కొల్లా వారి దేవస్థానంకి భారీ ఊరేగింపులో కుటుంబ సభ్యులు భక్తులు మేళ తాళా లతో వివిధ రకాల బాణసంచ తో యువతి యువకులు డ్యాన్స్ లతో అతి వైభవంగా ఊరేగింపు జరిగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పందకొండు రకాల ప్రసాదాలు అమ్మ వారికి నైవేద్యంగా పెట్టి అనంతరం వచ్చిన భక్తులకు ప్రసాదం అందిచడం జరిగింది. కొల్లా వారి కుటుంబ సభ్యులు మరియు ఆడపడుచుల కుటుంబ సభ్యులకు, భక్తులకు అందరికి పండ్లు తాంబూలం అందరికి ఇవ్వడం జరిగింది ఎంతో వైభవంగా అమ్మవారిని అలంకరించుకొని సర్వ భక్త జనులు వైభవోపేతంగా,కన్నుల పండుగగా కార్యక్రమం జరిగింది.

## విజయదశమి ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి

సరాబు చంద్రమోహన్ రావు

(ఆర్యవైశ్య యువజన విభాగాల రాష్ట్ర ఉపాధ్యక్షులు)



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు చెడుపై మంచి దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి (దసరా) అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగాల రాష్ట్ర ఉపాధ్యక్షులు సరాబు చంద్రమోహన్ రావు అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా ఎంత శక్తిమంతమైనదైన అంతిమ విజయం మంచినే (ధర్మాన్ని) వరిస్తుంది అని ఆయన అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగు వారందరికీ, ఆర్యవైశ్యులకు ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తులతూగాలని కోరారు. ప్రతి కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ దీవెనలు ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## దామచర్లతో కలసి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న సోమినేని రవీంద్ర



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): రాష్ట్ర మంత్రి టిడిపి ఆశా కిరణం నారా లోకేష్ బాబును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తో మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సోమినేని రవీంద్ర శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పొన్నలూరు ఎస్ ఐ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం పోలీస్ స్టేషన్ నందు ఎస్ ఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన కె.అనుక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కొండేపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ మరియు పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు తురక మాల్యాద్రి, అన్నవరపు క్రాంతి కుమార్, పత్తిపాటి మాధవరావు, మద్దాలి మహేంద్ర, దాసరి రాము, గుర్రం శ్రీకాంత్.

## పేదలకు పండుగ కానుకగా సబ్సీడిలో వంట నూనే ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్



యర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలో చౌక ధరల రేషన్ దుకాణాలలో తక్కువ ధరకే వంట నూనెలు పండుగ వేల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. చౌక ధరల దుకాణంలో ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సబ్సిడీతో కూడిన పామాయిల్ మూడు లీటర్లు, సన్ ఫ్లవర్ ఆయిల్ ఒక లీటర్ చొప్పున ప్రభుత్వం ఇస్తుందని, డిప్యూటీ తహసిల్దార్ ఎన్ మల్లికార్జున నాయుడు తెలియజేశారు. ఒక లీటర్ పామ్ ఆయిల్ 110 రూపాయలు, ఒక లీటర్ సన్ ఫ్లవర్ ఆయిల్ 124 రూపాయలకు మాత్రమే లభిస్తుంది, కావున పేదలు, మరియు ఉన్నత వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పండుగ సంతోషంగా జరుపుకోవాలని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండలం అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు, సత్యనారాయణ గౌడ్, కామేపల్లి వెంకటేశ్వర్లు, మంత్రుల నాయకు, నలగాటు వీరయ్య, ముత్తులూరి మల్లికార్జున చారి, వెంకట్రావు గౌడ్, ఆకుల రమేష్, విఆర్ఓ ఎల్లయ్య, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మదయ ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏదీ లేదు

### దుర్గామాతకు పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్) : దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం నాడు గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామంలోని దుర్గామాతకు ప్రజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులుఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మను కన్న అమ్మ దుర్గమ్మ ఆశీస్సులు ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏదీ లేదన్నారు. మనశాంతి కొరకు ప్రతిరోజు రామకోటి లిఖించడానికి కొంత సమయం కేటాయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నక్క ప్రదీప్ శాస్త్రి, పాల్గొన్నారు.

## నార్త్ లాలగూడ రైల్వే క్వార్టర్స్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



సికింద్రాబాద్, (శుభోదయం న్యూస్): సికింద్రాబాద్ పరిధిలోని నార్త్ లాలగూడలో బతుకమ్మ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆడబిడ్డలు అందరు తీరొక్క పూలతో, తీరొక్క రంగులతో వాటిని అలంకరించి డీజే పాటలతో వాటి చుట్టు ఆడి,పాడారు. చిన్న,పెద్ద తేడా లేకుండా మహిళలు అంతా కలిసి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పూల



పండుగ పాటలు గ్రామ గ్రామాన మారు మ్రోగాయి. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులు సద్దుల బతుకమ్మ వరకూ ఆడపడుచులు ఆడి పాడి ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవాలలో ఆడపడుచులు తీరక్క పువ్వుతో బతుకమ్మను, అలంకరించి తమ కోరికలను తీర్చాలని పోయిరా గౌరమ్మ అంటూ చెరువులో నిమర్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రేమలత, చంద్రకళ, సరస్వతి, ఎస్తేర్,మహిళలు ,యువకులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ వేళ.. నిరుద్యోగులకు గుడ్ న్యూస్ ప్రకటించిన ప్రభుత్వం

నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దసరా పండగకి మరో శుభవార్త తెలిపింది. తెలంగాణ ఆరోగ్యశాఖలో 371 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్ జారీ చేసింది. 371 ఉద్యోగాల్లో 272 నర్సింగ్ ఆఫీసర్లు ఉండగా.. 99 ఫార్మసిస్ట్ పోస్టులు ఉన్నాయి. కాగా గత సెప్టెంబర్ లోనే 2,050 నర్సింగ్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా.. ప్రస్తుతం విడుదల చేసిన 371 పోస్టుల ప్రకటన, గతనెల నోటిఫికేషన్ కు అనుబంధంగా కొనసాగనుంది.దీంతో మొత్తం 2,322 నర్సింగ్ ఆఫీసర్లతోపాటు, 99 ఫార్మసిస్టు పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తులకు అక్టోబర్ 14 వరకు తుది గడువు ఉంది. అయితే కొత్తగా పోస్టులు పెంచడం తో డేట్ నీ కూడా పెంచే అవకాశం ఉంది. వాస్తవానికి నవంబర్ 17న కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. కానీ ఇటీవలే నవంబర్ 23 న పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకుతెలంగాణ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నర్సింగ్ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోగలరు.

# బియ్యం కుతకుత.. నూనె సలసల

- పండగల ముందు ధరలు పైపైకి

- ధరల దడతో విలవిలలాడుతున్న సామాన్యులు



బెజ్జూరు, అక్టోబరు 11: తెలుగిళ్లలో పెద్ద పండగలు దసరా, దీపావళి, సంక్రాంతి వరుసగా రాబోతున్నాయి.సరిగ్గా ఈ సమ యంలోనే నూనెలు, పప్పులు, బియ్యం ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పండగలు అంటేనే చకినాలు, గారెలు, బూరెలు, అరిసెలు చేసుకోవడం ఆనవాయితీ. నగరాల్లో ఉండేవారు కూడా సెలవుల్లో ఇంటికి వస్తారు. వాళ్లకు ఇష్టమైనవి చేసి పెట్టాలని ఉంటుంది. నూనె సెగలతో కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. నూనె ధర చేజారుతోంది. బియ్యం ఉడక నంటోంది. పప్పు బద్దకిస్తోంది. కొన్నాళ్లుగా పెరుగుతున్న నిత్యావసర ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు బేజారవుతున్నాయి. ప్రతినెలా నిర్వహణ ఖర్చులు భారంగా మారుతున్నాయి. ఇంటి పెద్ద కుటుంబాన్ని వెళ్లదీసేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. కొన్నాళ్లుగా పెరుగుతున్న ధరలతో షాక్కు గురవుతున్నారు.

### అమాంతం పెరిగిన ధరలు..

వంటనూనెల ధరలకు రెక్కలొచ్చాయి. 20రోజుల వ్యవ ధిలోనే 20శాతానికి పైగా పెరిగాయి. సన్ఫ్లవర్, రైస్బ్రాన్, పల్లినూనె కొనలేని పరిస్థితి. ప్రతినెలా సగటున 5కిలోలు వినియోగించగా, ఇప్పుడు 3కిలోలకు తగ్గించేం దుకు చూస్తున్నామని సామాన్య ప్రజలు అంటున్నారు. పండు గల సీజన్లో పిండి వంటలకు నూనె వినియోగం తప్ప నిసరి కావడంతో ఏం చేయాలన్న మీమాంసలో పడిపో తున్నారు. గత ఏడాది నూనెధరలు కిలోకు రూ.110 ఉండగా, ప్రస్తుతం పెరిగిన ధరలతో రూ.135కి చేరింది. పామాయిల్ గతంలో 95ఉండగా ఇప్పుడు 125కి చేరింది. పొద్దుతిరుగుడు నూనె 113నుంచి 135కు పెరిగింది. పల్లినూనె 150కి చేరింది. రైస్బ్రాన్ 120నుంచి 135కు పలుకుతోంది. పెరిగినకారణంగా దసరా, దీపావళి పండు గలు ఎలా చేసుకునేదని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు.

### దడ పుట్టిస్తోన్న బియ్యం..

పెరుగుతున్న బియ్యం ధరలు దడ పుట్టిస్తున్నాయి. క్వింటాకు రూ.500 నుంచి వేయి వరకు పెరిగాయి. నెల వ్యవధిలో పెరుగుదల ప్రభావం చూపింది. ఐదుగురు ఉండే ఇంట్లో నెలకు కనీసం 40నుంచి 50కిలోల బియ్యం వాడుతారు. పాత సన్నబియ్యం ధరలు భారీగా పెరగడంతో దొడ్డు రకం వైపు మళ్లుతున్నారు. సన్నబియ్యం ధరలు గతేడాది క్వింటాకు రూ.5500 ఉండగా ఇప్పుడు పెరిగిన ధరలతో రూ.7000లకుపైగా చేరింది. దీంతో పేద, సామాన్యజనం సన్నబియ్యం కొందామంటేనే భయం పుట్టి స్తోంది. దీంతో పండుగ ఎలా చేసుకునేదని వాపోతు న్నారు. పండుగల వేళ నూనె వాడకం అధికంగా ఉండ టంతో పెరిగిన ధరల కారణంగా ఏం చేసు కునేదని వాపోతున్నారు. దీనికితోడు కూరగాయల ధరలు కూడా అమాం తం పెరగడంతో సామాన్యులపై తీవ్రప్రభావం చూపుతోంది.

### ధరలు అదుపులోకి తేవాలి..

**- రవళి, గృహిణి, దహెగాం**

పెరిగిన నూనె, బియ్యం ధరలను అదుపులోకి తేవాలి. పండుగల వేళ ధరలు అమాంతం పెరగడంతో పేదప్రజలపై ప్రభావం చూపుతోంది. వీటికి తోడు కూరగాయల ధరలు కూడా పెరగడంతో పండగలు చేసుకోలేని స్థితిలో ఉన్నాం. ప్రభుత్వం పెరిగిన ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

## న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్.. భారత్ జట్టు ఇదే!




ముంబయి: భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న టెస్టు సిరీస్‌కు సంబంధించి జట్టు వివరాలను బీసీసీఐ ప్రకటించింది. మూడు టెస్టులు అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు జరగనున్నాయి.కెప్టెన్‌గా రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్‌గా బుమ్రా వ్యవహరించనున్నారు. జట్టులో యశస్వి, శుభ్‌మన్, కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్, ధ్రువ్, అశ్విన్, జడేజా, అక్షర్, కుల్దీప్, సిరాజ్, ఆకాశ్‌దీప్ చోటు సంపాదించుకున్నారు. ట్రావెల్ రిజర్వ్ ఆటగాళ్లుగా హర్షిత్ రాణా, నితీశ్ కుమార్‌రెడ్డి, మయాంక్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ ఉన్నారు.

### టెస్టు షెడ్యూల్..

తొలి టెస్టు అక్టోబర్ 16 – 20, వేదిక: బెంగళూరు రెండో టెస్టు అక్టోబర్ 24 – 28, వేదిక: పుణెమూడో టెస్టునవంబర్ 1 – 5, వేదిక: ముంబయి

# కనుల పండువగా గరుడ సేవ



చేవెళ్ల, అక్టోబరు 11 : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో దసరా పండగ నేపథ్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఎనిమిదో రోజు శుక్రవారం స్వామివారికి గరుడ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటం ఆడారు. శనివారం ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్తలు దేవుని వామనాచార్యులు, పూజారులు తెలిపారు.

# శోభితా.. స్టైలిష్ లుక్కులో







శోభితా దూళిపాళ్ల ఎప్పటికప్పుడు తన స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంటుంది. ఇటీవలి కాలంలో ఆమె తన ఫ్యాషన్ సెన్స్ తో ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు శోభితకు ఉన్న ప్రత్యేక గ్లామర్‌ను మరింత హైలైట్ చేశాయి. ఈ ఫోటోల్లో ఆమె "సెంటానా - ఎటర్నల్ కారవాన్ ఆఫ్ రీకార్నేషన్" బ్యాక్‌గ్రౌండ్‌లో ఉంది, ఒక క్లాసిక్ రీగాలియా లుక్‌తో కనిపిస్తుంది. ఈ ఫోటోల్లో శోభితా తన ఫ్యాషన్ ఎలిగెన్స్‌తో పాటు ఒక సాంకేతిక భవిష్యత్‌ను చూపిస్తుంది. ఆమె చేతిలోని హ్యాండ్‌బ్యాగ్ డ్రెస్సింగ్ స్టైల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ స్టైలిష్ ఎలిమెంట్స్ ఆమె లుక్‌కి మరింత సొగసును అందించాయి. బుల్గారి బ్రాండ్‌కు ప్రాచుర్యం పొందిన ఈ బాగ్, శోభిత చేతిలో ఉండటంతో తన ఫ్యాషన్‌ను మరింత ఉన్నతంగా చూపించింది. ఆమెకు మంచి క్రేజ్ కలిగించడానికి కారణం కొద్దిమాటల్లోనే ఆమె ఫ్యాషన్ సెన్స్‌ని చూపించడమే. "కల్చరల్ యూనివర్సాలిటీ" అంటూ చెప్పినట్లు ఆమె గ్లోబల్ అపీల్‌తో ఎంతోమంది అభిమానుల దృష్టిని ఆకర్షించగలిగింది. ఫోటోలలో ఆమె చూపిన ఫెమినినిటీ ఆమె క్రేజ్‌ని మరింతగా పెంచింది. శోభిత ఇప్పటివరకు ఎంచుకున్న క్యారెక్టర్‌లు, సినిమాలు ఆమె అందాన్ని మాత్రమే కాదు, ఆలోచనలతో కూడిన ఎక్స్‌ప్రెషన్స్‌తో కూడుకున్న నటనను కూడా హైలైట్ చేస్తూ ఉంటాయి. ఆమె ఫోటోలలో కనిపించే ఆత్మవిశ్వాసం, గ్లామర్ ఆమె అభిమానుల్ని తక్కువ సమయంలోనే ఆకట్టుకోవడంలో ఆమె ప్రత్యేకతను చాటిచెప్పింది. ఆమె కాస్ట్యూమ్ డిజైనర్ స్కిల్స్ కూడా ఇక్కడ చాలా రిచ్ గా కనిపించాయి. ఇలాంటి స్టైలిష్ ఫోటోషూట్స్ ద్వారా శోభితా తన ఫ్యాషన్ సెన్స్‌ని మళ్లీ ప్రూవ్ చేస్తూ ముందుకు దూసుకుపోతోంది. ఇక త్వరలోనే అమ్మడు నాగచైతన్యతో ఏడడుగులు వేయనున్న విషయం తెలిసిందే.



# యెల్లో ఫ్లేవర్‌తో గ్లామర్ డోస్ పెంచిన కావ్య!



కావ్య కళ్యాణ్ రామ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన ఫోటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇటీవల ఆమె పసుపు రంగు టాప్, డార్క్ షార్ట్స్‌లో పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో కావ్య తన సింప్లిసిటీకి తోడు గ్లామర్‌ని సమతూకంగా మేళవించి కనిపిస్తోంది. ఆమెకు కామెంట్ల రూపంలో భారీగా పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఫ్యాషన్ స్టేట్‌మెంట్ విషయంలో కూడా ఆమె తనదైన శైలిలో అభిమానులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అవుతోంది. కెమెరా ముందు ఆమె కంగారు లేకుండా కచ్చితంగా, ఆత్మవిశ్వాసంతో పోజులు ఇవ్వడం ఆమెకు ప్రత్యేకతను తెచ్చింది. ఈ ఫోటోషూట్‌లో ఆమె యొక్క ఎక్స్‌ప్రెషన్స్, బాడీ లాంగ్వేజ్, సొగసైన స్టిల్స్ ఆమె అందానికి మరింత ప్రత్యేకతను తెచ్చాయి. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసిన ఫోటోలకు వేలాదికి పైగా లైక్స్ రావడం చూస్తుంటే ఆమెకు ఉన్న ఫాలోయింగ్ ఎంతటిదో అర్థమవుతుంది. తన కెరీర్ విషయానికి వస్తే, "మసూద" మరియు "బలగం" సినిమాలతో టాలీవుడ్ ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ చిత్రాల విజయంతో ఆమె పేరు ఇండస్ట్రీలో బాగా ప్రాచుర్యం పొందింది. ఈ విజయాలతో పాటు, ఆమె చేస్తున్న ఫోటోషూట్లు కూడా ఆమెకు మరింత గుర్తింపు తెచ్చాయి. చిన్నప్పటి నుంచే చిత్రసీమలో అడుగుపెట్టిన కావ్య, తన ప్రతిభను నిరూపించుకుంటూ నెమ్మదిగా పెద్ద అవకాశాల వైపు అడుగులు వేస్తోంది. ప్రస్తుతం అమ్మడు రెండు సినిమాలతో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కాకుండా కొత్త తరహా కంటెంట్ ఉన్న కథలను సెలెక్ట్ చేసుకుంటోంది. ఇక రానున్న రోజుల్లో ఒక బిగ్ పాన్ ఇండియా సినిమాలో కూడా కావ్య ముఖ్యమైన పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది.



# 35: చిన్న కథ కాదు

**నటీనటులు: నివేథా థామస్-విశ్వదేవ్ రాచకొండ-ప్రియదర్శి-మాస్టర్ అరుణ్ దేవ్ పోతుల-భాగ్యరాజ్-రేవతి-కృష్ణతేజ తదితరులు**

**సంగీతం: వివేక్ సాగర్**


**ఛాయాగ్రహణం: నికేత్ బొమ్మిరెడ్డి**

**నిర్మాతలు: సృజన్ యరబోలు-సిద్దార్థ్ రాళ్లపల్లి**

రచన-దర్శకత్వం: నందకిశోర్ యేమాని ఈ మధ్య కొన్ని సినిమాలు స్టార్ పవర్ లేకపోయినా కంటెంట్ తో ప్రేక్షకులను మెప్పించాయి. కమిటీ కుర్రోళ్ళు.. ఆయ్ లాంటి చిత్రాలు అందుకు ఉదాహరణ.

'35: చిన్న కథ కాదు' కూడా ఈ కోవలోకి చేరే సినిమాల్లా కనిపించింది ప్రోమోలు చూస్తే. రానా దగ్గుబాటి సమర్పణలో కొత్త దర్శకుడు నందకిశోర్ యేమాని రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ప్రోమోలున్నంత ఆహ్లాదకరంగా సినిమా కూడా ఉందా? తెలుసుకుందాం పదండి. కథ: ప్రసాద్ (విశ్వదేవ్ రాచకొండ).. సరస్వతి (నివేథా థామస్) తిరుపతిలో నివాసముండే ఒక మధ్య తరగతి జంట. వీరికి ఇద్దరు అబ్బాయిలు. వారిలో పెద్దబ్బాయి అయిన అరుణ్ (మాస్టర్ అరుణ్ దేవ్)కు లెక్కలంటే గిట్టదు. మిగతా సబ్జెక్టుల్లో మంచి మార్కులు సంపాదించినా.. గణితంలో మాత్రం ఎప్పుడూ సున్నానే వస్తుంటుంది. లెక్కల్లో అతనడిగే కొన్ని డౌట్లకు టీచర్లు సహా ఎవ్వరూ సమాధానం చెప్పరు. దీంతో గణితం పట్ల వ్యతిరేక భావం ఏర్పడి ఆ సబ్జెక్ట్ చదవకపోవడంతో ప్రతిసారీ జీరోనే వస్తుంటుంది. ఐతే తన స్కూల్లోకి చాణక్య (ప్రియదర్శి) అనే కొత్త లెక్కల మాస్టర్ రావడంతో అరుణ్ కు ఇబ్బందులు ఎదురవుతాయి. ఆ ఇబ్బందులు కుటుంబం వరకు వెళ్లి అరుణ్ ఇల్లు వదిలి వెళ్లిపోయే పరిస్థితి తలెత్తుతుంది. ఈ స్థితిలో అరుణ్ మళ్లీ ఇల్లు ఎలా చేరాడు.. గణితం మీద తన ఆలోచనను మార్చి ఆ సబ్జెక్టుపై అతను పట్టు సాధించేలా చేయడానికి సరస్వతి ఏం చేసింది.. చివరికి ఆమె లక్ష్యం నెరవేరిందా లేదా అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ: మంచి కథలు చెబుతాం.. సందేశాలిస్తాం అంటే చూసే రోజులు కావివి. ఎంత చెడు చూపిస్తే సినిమాలు అంత బాగా ఆడుతున్న రోజుల్లో పనిగట్టుకుని ప్రధాన పాత్రలకు నెగెటివ్ షేడ్స్ అద్దుతుండడం గమనించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కొందరు దర్శకులు పట్టుబట్టి 'మంచి' కథలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఐతే ఆ మంచి క్లాస్ పీకినట్లు చూపిస్తే ప్రేక్షకులకు ఎక్కదు. కథనంలో వినోదానికి ఢోకా లేకుండా చూసుకోవడం.. ప్రధాన పాత్రలను ప్రేక్షకులు రిలేట్ చేసుకునేలా తీర్చిదిద్దడం.. అర్థవంతమైన-ఆలోచన రేకెత్తించే సంభాషణలు జోడించడం.. వీటన్నింటికీ తోడు ఆర్టిస్టులు-సాంకేతిక నిపుణులు మనసు పెట్టి పని చేయడం.. ఇవన్నీ తోడైతేనే ప్రేక్షకుల్లో కదలిక వస్తుంది. వాళ్లకా మంచి చేరుతుంది. '35: చిన్న కథ కాదు'లో ఈ లక్షణాలన్నీ ఉన్నాయి. కథ పరంగా చూస్తే చాలా చిన్న పాయింట్ అయినా.. దాని ద్వారా చెప్పాలనుకున్న విషయం చాలా పెద్దది. అందుకే రెండున్నర గంటల పాటు చూసి ఆస్వాదించడమే కాదు.. ఆ తర్వాత ఆలోచించేలా కూడా చేస్తుందీ సినిమా. పిల్లలవి సున్నితమైన మనస్తత్వాలు. చిన్నతనంలో వాళ్లలో ఏర్పడే అభిప్రాయాలు పిల్లల మనసుల్లో ఎంతో బలంగా నాటుకుపోతాయి. ఏదైనా విషయంలో ప్రతికూల అభిప్రాయం ఏర్పడితే.. దాన్ని మార్చడం అంత తేలిక కాదు. ఐతే వాళ్లకు చెప్పాల్సిన భాషలో చెబితే ఆలోచన మార్చుకుని అసాధ్యం అనుకున్నది కూడా సుసాధ్యం చేస్తారనే మంచి సందేశం ఇచ్చే ప్రయత్నం చేశాడు '35: చిన్న కథ కాదు' ద్వారా నందకిశోర్ యేమాని. ఐతే మంచి పాత్రలు.. చక్కటి సన్నివేశాలు.. అర్థవంతమైన డైలాగులు ఈ మంచి కథకు తోడవడంతో ఎక్కడా క్లాస్ పీకుతున్న భావన కలగదు. ఒక రకంగా చెప్పాలంటే ఈ సినిమాను తెలుగు 'తారే జమీన్ పర్' అని చెప్పొచ్చు. బహుశా దర్శకుడికి కూడా ఈ కథ రాయడానికి ఈ సినిమా స్ఫూర్తి అయి ఉంటే ఆశ్చర్యమేమీ లేదు. అందులో అసలు చదువే ఎక్కని కుర్రాడిలో తన టీచర్ ప్రేరణ కలిగిస్తే.. ఇక్కడ గణితం పట్ల మాత్రమే వ్యతిరేకత పెంచుకున్న కుర్రాడి సమస్యను తన తల్లే పరిష్కరిస్తుంది. ఐతే మనదైన పాత్రలు.. సన్నివేశాలు.. మాటలతో.. ఉట్టిపడే నేటివిటీతో ఇది అచ్చ తెలుగు సినిమా అనే భావన మాత్రం అడుగడుగునా కనిపిస్తుంది. ప్లాట్ పాయింట్ చాలా చిన్నదిగా కనిపించినా.. దాన్ని రెండున్నర గంటలకు విస్తరించిన స్క్రీన్ ప్లేలో దర్శకుడి ప్రత్యేకత కనిపిస్తుంది. పిల్లాడి సమస్యను వినోదాత్మకంగా చెప్పడం ద్వారా ఆరంభ సన్నివేశాలను సరదాగా నడిపించాడు. పిల్లాడితో పాటు తల్లిదండ్రులు.. టీచర్ పాత్రలు కూడా ఆసక్తికరంగా అనిపించడం.. ఆర్టిస్టులు కూడా చక్కగా పెర్ఫామ్ చేయడం.. సన్నివేశాలు-మాటలు సింపుల్ గా అనిపిస్తూనే ఆహ్లాదాన్ని పంచడంతో ప్రేక్షకులకు బోర్ కొట్టదు. కాకపోతే సన్నివేశాలు మరీ నెమ్మదిగా సాగుతున్న ఫీలింగ్ మాత్రం కలుగుతుంది. దర్శకుడి నరేషన్ స్టైలే అలా ఉంది మరి. ఈ కథను ఇలా చెప్పడమే కరెక్ట్ అని అతను ఫీలై ఉండొచ్చు. కానీ కొన్ని చోట్ల మాత్రం నరేషన్ మరీ నెమ్మదించిన భావన కలుగుతుంది. తొలి అరగంట వినోదం తర్వాత పిల్లాడి సమస్య తీవ్రమై భావోద్వేగాల వైపు కథ తిరుగుతుంది. ఆ సీన్లను కూడా దర్శకుడు బాగా డీల్ చేశాడు. దిక్కుతోచని స్థితిలో పిల్లాడు ఇంటి నుంచి వెళ్లిపోయాక.. అతణ్ని వెతికి పట్టుకునే క్రమం మీద కథ నడుస్తుందని అనుకుంటాం. కానీ ఆ వ్యవహారాన్ని సింపుల్ గా తేల్చేసి.. వేరే టాస్క్ వైపు కథనాన్ని నడిపించాడు దర్శకుడు. ఇంటర్వెల్ వరకు కొంచెం రేసీగా అనిపించే సినిమా.. ఆ తర్వాత ఓ అరగంట కొంచెం గందరగోళంగా అనిపిస్తుంది. కానీ పిల్లాడు గణితంలో 35 మార్కులు సంపాదించడం అన్నది పెద్ద టాస్క్ గా మారి.. దాంతోనే అన్ని సమస్యలకూ పరిష్కారం లభించే పరిస్థితి రావడంతో కథ రసకందాయంలో పడుతుంది. ఇలాంటి సందర్భాల్లో చాలా వరకు సినిమాటిక్ స్టయిల్లో కథను నడిపిస్తుంటారు. ఇందులో కూడా కథ పరంగా ఆ శైలినే అనుసరించినా.. సన్నివేశాలు చాలా వరకు రియలిస్టిగ్గానే సాగుతాయి. నాటకీయత మరీ ఎక్కువ లేకుండా బాగానే డీల్ చేశాడు. పతాక సన్నివేశాలు ప్రేక్షకులకు మంచి ఫీల్ ఇస్తాయి. సినిమా కొంచెం లెంగ్తీగా అనిపించడం.. నరేషన్ స్లో ఉండడం.. ద్వితీయార్థంలో ఓ అరగంట సన్నివేశాలు కొంచెం గజిబిజిగా సాగడం తప్పితే '35: చిన్న కథ కాదు'లో పెద్ద కంప్లైంట్స్ ఏమీ కనిపించవు. వినోదానికి ఢోకా లేకుండానే పేరెంటింగ్.. టీచింగ్ విషయంలో పాఠాలు ఆలోచన రేకెత్తించే మంచి విషయాలు ఇందులో ఉన్నాయి. అర్థవంతమైన ఓ మంచి సినిమాను చూసిన ఫీలింగ్ తో బయటికి వస్తాం. ఇలాంటి సినిమాలకు చేయూతనందిస్తే.. తెరపై మరిన్ని మంచి కథలు చూడ్డానికి అవకాశముంటుంది.




నటీనటులు: మంచి కథ.. పాత్రలు రాసుకుంటే.. అందుకు తగ్గ నటీనటులను ఎంచుకుంటే ఇక పెర్ఫామెన్సుల విషయంలో ఢోకా ఏముంటుంది? చాన్నాళ్ల తర్వాత తెలుగు తెరపై మెరిసిన నివేథా థామస్ తన కెరీర్లో గుర్తుండిపోయే పాత్రను చేసింది. సరస్వతిగా తన అభినయం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆమెను తెలుగు సినిమా సరిగా వాడుకోలేకపోతోందే అనిపించేలా ఆమె ఆ పాత్రను పండించింది. మధ్య తరగతి ఇల్లాలి పాత్రలో సులువుగా ఒదిగిపోవడమే కాదు.. చిత్తూరు యాసలో సొంతంగా చక్కగా డైలాగులు చెప్పి మెప్పించింది నివేథా. కొన్ని చోట్ల తన నటన కన్నీళ్లు తెప్పిస్తుంది. ఆమె భర్త పాత్రలో విశ్వదేవ్ కూడా బాగానే ఒదిగిపోయాడు. తన పాత్ర పరిధి తక్కువే అయినా.. ఉన్నంతలో చక్కగా నటించాడు. ఇక కథకు మూలమైన అరుణ్ అనే చిన్న పిల్లాడి పాత్రలో నటించిన అరుణ్ దేవ్ కూడా భలే చేశాడు. 'తారే జమీన్ పర్'లో పిల్లాడిని గుర్తుకు తెచ్చేలా ఇన్నోసెంట్ లుక్స్ తో అరుణ్ ఆకట్టుకున్నాడు. అమాయకత్వం ఉట్టిపడేలా సాగిన తన హావభావాలు ముచ్చటగొలుపుతాయి. ప్రియదర్శి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో రాణించాడు. తన నటన సహజంగా సాగింది. ఇగోయిస్టిక్ టీచర్ పాత్రలో కొలిచినట్లు నటించాడు ప్రియదర్శి. భాగ్యరాజ్ ప్రిన్సిపల్ పాత్రకు సరిపోయాడు. రేవతి పాత్ర చిన్నదే అయినా ఎఫెక్టివ్ గా అనిపిస్తుంది. ఆమె నటన కూడా బాగుంది. సహాయ పాత్రలో కృష్ణతేజ కూడా ఓకే. కిరణ్మయి పాత్రలో చేసిన చిన్న పాప.. లీడ్ రోల్ చేసిన అబ్బాయి తమ్ముడు.. తన క్లాస్మేట్స్ గా చేసిన పిల్లలతోనూ దర్శకుడు బాగా చేయించాడు.




సాంకేతిక వర్గం: వివేక్ సాగర్ తన పాటలు.. నేపథ్య సంగీతంతో సినిమాలోని ఆహ్లాదాన్ని ఇంకా పెంచాడు. పాటలు చార్ట్ బస్టర్స్ కావు కానీ.. సందర్భానుసారంగా సాగిపోతూ ప్లెజెంట్ ఫీల్ ఇస్తాయి. నేపథ్య సంగీతం కూడా అలాగే సాగింది. నికేత్ బొమ్మిరెడ్డి ఛాయాగ్రహణం నీట్ గా సాగింది. నిర్మాణ విలువల్లో కొన్ని పరిమితులు కనిపించినా.. కంటెంట్ ప్రధానంగా సాగిన సినిమా కావడంతో అది పెద్ద ఇబ్బందిలా అనిపించదు. ఇలాంటి కథకు మద్దతునిచ్చిన నిర్మాతలు అభినందనీయులు. ఇక నందకిశోర్ యేమాని తొలి చిత్రంతోనే రచయితగా.. దర్శకుడిగా అభిరుచిని చాటుకున్నాడు. శైలి పరంగా 'నైంటీస్ మిడిల్ క్లాస్'తో పరిచయమైన ఆదిని చాటుకున్నాడు. శైలి పరంగా 'నైంటీస్ మిడిల్ క్లాస్'తో పరిచయమైన ఆత్య హాసన్ సరసన నిలిచే దర్శకుడు నందకిశోర్. అతను ఎంచుకున్న కథ చిన్నదైనా.. దాన్ని ఆద్యంతం మంచి ఫీల్ తో.. చక్కటి స్క్రీన్ ప్లే.. డైలాగులతో ఆసక్తి సన్నగిల్లకుండా చూశాడు. తన నరేషన్ కొంత స్లో.. ద్వితీయార్థంలో కాసేపు కథ పక్కదోవ పట్టినట్లు అనిపించడం మినహాయిస్తే నందకిశోర్ పనితనానికి వంకలు పెట్టడానికేమీ లేదు.

చివరగా: 35.. చిన్న కథలో పెద్ద అర్థం రేటింగ్ - 3/5